విజయభాను

Star Facilities with Economic Price @ 1399/-

Hotel VB Grand

Centrally located with good hospitality

9-3-17, Beside NH-5,
Opp. Automotive Manufacturers, Pithapuram Colony,
Visakhapatnam-3 ✆ : 07680-995759, 0891-2750555

విశాఖపట్నం, గురువారం 02-11-2017 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 49 పేజీలు : 8 వెల : 1 రూపాయి

నిరుద్యోగులకు ఉపాధి హామీ
అభూతకల్పనే

- మోదీసాధించేదీమే లేదు
- జీఎస్‌టీతో ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్థం
- గుజరాత్ రైతన్న కన్నీరు పెడుతున్నాడు
- కేంద్రంపై రాహుల్ ధ్వజం

న్యూఢిల్లీ: కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధీ మరోసారి కేంద్ర ప్రభుత్వంపై విమర్శల దాడికి దిగారు. నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించడంలో ప్రధాని మోదీ ప్రభుత్వం విఫలమైందని ఆయన ఆరోపించారు. భారత్‌లో వ్యాపారం సులువు కాదని.. కావాలంటే చిన్నవ్యాపారస్థులను అడగాల్సిందిగా రాహుల్ సూచించారు. అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో మోదీ సాధించినది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. ఎంత మంది స్విస్ బ్యాంకు ఖాతాదారులను జైల్లో పెట్టారో చెప్పాల్సిందిగా ఆయన నిలదీశారు. బ్యాంకులకు వేల కోట్ల రూపాయల రుణాలను ఎగ్గొట్టిన విజయ్ మాల్యా ఇంగ్లాండ్‌లో ఎంజాయ్ చేస్తున్నాడని రాహుల్ ఎద్దేవా చేశారు.

గుజరాత్‌లోని రైతులు కన్నీరు పెడుతున్నారు. గుజరాత్‌వాసులు సంతోషంగా లేరు. పేదల ప్రజలకు కనీసం నీటి సదుపాయం కూడా లేదు. కేవలం ఐదుగురు వ్యాపారవేత్తలు మాత్రమే బాగున్నారు. వారికి మోదీ అండగా ఉన్నారు. సులువుగా వ్యాపారం

తరువాయి 2లో

ఆర్టీసీ బస్సు డ్రైవర్లుగా
50 శాతం మహిళలే

బెంగళూరు : నగరంలో నడిచే ఆర్టీసీ బస్సు వీల్స్ ఇక ఎక్కువగా మహిళల చేతుల్లోకి వెళ్లబోతున్నాయి. కర్ణాటక రాష్ట్ర రహదారి రవాణా కార్పొరేషన్, బెంగళూరు మెట్రోపాలిటన్ రవాణా కార్పొరేషన్‌లో 50 శాతం ఆర్టీసీ బస్సు డ్రైవర్ పోస్టులను మహిళలకే కేటాయించే విధంగా ఓ స్పెషల్ పాలసీని రూపొందించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. రవాణా మంత్రి హెచ్‌ఎం రెవన్నా గత శుక్రవారం కేఎస్‌ఆర్టీసీ, బీఎంటీసీ అధికారులతో నిర్వహించిన భేటీలో అధికారులకు ఈ ఆదేశాలు జారీచేసినట్టు తెలిసింది. దీని కోసం ఓ డ్రాఫ్ట్ పాలసీని రూపొందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ డ్రాఫ్ట్ పాలసీలో మహిళా అభ్యర్థులు హెవీ ట్రాన్స్‌పోర్ట్ వెహికిల్స్‌కు డ్రైవింగ్ ఉద్యోగానికి కూడా దరఖాస్తు చేసుకునేలా కార్యక్రమాలు రూపొందించాలన్నారు.

ఆర్టీసీ బస్సు డ్రైవర్లుగా తీసుకున్న మహిళలకు, ట్రైనింగ్, స్పెషల్ వేతనం ఇవ్వనున్నారు. ఒకవేళ ఈ రిజర్వేషన్‌ను అప్లయ్ చేస్తే, మహిళలకు 50 శాతం డ్రైవింగ్ ఉద్యోగాలు కేటాయిస్తున్న తొలి రాష్ట్రంగా కర్ణాటక పేరొందనుందని తెలుస్తోంది. ఈ

తరువాయి 2లో

విశాఖ స్టీల్ ప్లాంట్‌పనితీరు భేష్

నాణ్యతతో కూడిన ఉక్కును అందించడంలో ఆర్ఐఎన్ఎల్ దే అగ్రగామి

కేంద్ర ఉక్కు శాఖామాత్యులు చౌదరిభీరేందర్ సింగ్

గాజువాక: రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ విశాఖ స్టీల్‌ప్లాంట్ నాణ్యతమైన ఉక్కును అందించడంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మంచి పేరుందని, నాణ్యతతో కూడిన ఉక్కును అందించడంలో ఆర్ ఐ ఎన్ ఎల్ దే అగ్రగామని కేంద్ర ఉక్కుశాఖ మంత్రి చౌదరి భీరేందర్ సింగ్ పేర్కొన్నారు.

బుధవారం విశాఖ స్టీల్ ప్లాంట్ లో జరిగిన పలు కార్యక్రమంలో ఆయన పాల్గొని జ్యోతిప్రజ్వలన చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశీయ ఉక్కు రంగంలోనే ఆర్.ఐ.ఎన్.ఎల్ ఎంతో ప్రాధాన్యత కల్గి ఉందని అన్నారు. నాణ్యమైన ఉక్కు ఉత్పత్తులను తయారు చేసి ఎగుమతి చేయడంలో ఆర్ఐఎన్ఎల్ విశాఖ ఉక్కు ముఖ్య భూమిక పోషిస్తుందన్నారు.

అంతే కాకుండా క్రీడలకు పెద్ద పీట వేస్తుందని అన్నారు. అందులో భాగంగానే ఎంతో మంది ఉక్కు క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలోకి తీసుకెళ్ళిన ఘనత విశాఖ ఉక్కుకే దక్కుతుంద న్నారు. అంతేకాకుండా సామాజిక రంగాలలో ఉక్కు అనేక కార్యక్రమాల నిర్వహించడం ద్వారా మన్ననలను పొందుతుండడం హర్షించదగ్గ విషయ మన్నారు. విశాఖ ఉక్కు కర్మాగరానికి మంచి భవిష్యత్ ఉందని ప్రశంసిం చారు. స్టీల్ ప్లాంట్ సి.యం.డి మధుసూదన్ పవర్‌పాయింట్ ప్రెజంటే షన్ ద్వారా ఉక్కు పనితీరు, ప్రగతిని మంత్రి చౌదరిభీరేందర్ సింగ్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో అద నపు కార్యదర్శి, ఫైనాన్సియల్ అడ్వైజర్ సరస్వతి ప్రసాద్, సంయుక్త కార్యదర్శి రుచిక చౌదరిగోవిల్, ఉక్కు మంత్రిత్వశాఖ డైరెక్టర్ నీరజ్ అగర్వాల్, కేంద్ర మంత్రి సతీమణి హర్యానా రాష్ట్ర ఎం.ఎల్.ఎ ప్రేమ లతా సింగ్, ఉక్కు డైరెక్టర్లు కె.సి.దాస్, పి.సి.మహాపాత్రో, రేచౌదరి, వి.వి.వేణుగోపాలరావు, పి.కె.రథ్, ఉక్కు ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

టర్బో బ్లోయర్-5ను ప్రారంభించిన ఉక్కు మంత్రి చౌదరి భీరేందర్ సింగ్

స్టీల్‌ప్లాంట్‌లోని ధర్మల్ పవర్ ప్లాంట్ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన టర్బో బ్లోయర్-5ను కేంద్రమంత్రి చౌదరి భీరేందర్ సింగ్ బుధవారం ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ

తరువాయి 2లో

నేరం రుజువైతే
జీవిత కాల నిషేధం

ఎన్నికల కమిషన్

న్యూఢిల్లీ : రాజకీయ నేతలపై నేరం రుజువైతే, వారు ఎన్నికల్లో పోటీ చేయడంపై జీవిత కాల నిషేధం విధించాలని ఎన్నికల కమిషన్ పేర్కొంది. ఎంపీలు, ఎమ్మెల్యేలు నేరం చేసినట్లు కోర్టు నిర్ధారిస్తే, వారు తదుపరి జరిగే ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధించాలని పేర్కొంది. ఓ ప్రజాప్రయోజన వ్యాజ్యంపై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలపై ఎన్నికల సంఘం ఈ మేరకు స్పందించింది. న్యాయవాది అశ్వని ఉపాధ్యాయ మొదట ఈ వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. ఆ తర్వాత మరికొందరు విచారణలో తమ వాదన వినిపించేందుకు చేరారు.

ఈ పిల్‌పై జూలై 12న విచారణ జరిపిన సుప్రీంకోర్టు ఎన్నికల సంఘంపై ఘాటైన వ్యాఖ్యలు చేసింది. నేరం రుజువైన రాజకీయ నేతలను జీవిత కాలం మరే ఎన్నికల్లోనూ పోటీ చేయకుండా నిషేధం విధించాలని కోరుతున్న పిల్‌పై స్పష్టమైన వైఖరిని తెలియజేయడం లేదంటూ మండిపడింది. దీంతో ఎన్నికల సంఘం బుధవారం తన వైఖరిని వెల్లడించింది. ఎంపీలు, ఎమ్మెల్యేలపై ఏదైనా నేరం రుజువైతే, వారు తదుపరి జరిగే ఎన్నికల్లో పోటీ

తరువాయి 2లో

భారీ స్థాయిలో సంక్షేమ పథకాల యూనిట్ల గ్రౌండింగ్ మేళా

విశాఖపట్నంః ఈ నెలాఖరులో విశాఖ నగరంలో భారీ స్థాయిలో సంక్షేమ పథకాల యూనిట్ల గ్రౌండింగ్ మేళాను నిర్వహిస్తునా న్నమని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ కార్యదర్శి ఎస్.ఎస్. రావత్ తెలిపారు. విశాఖ జిల్లాకు నిర్దేశించిన రూ. 387.76 కోట్ల విలువైన 18,743 యూనిట్లను ఈ నెల 15లోపు బ్యాంకులు మంజూరు చేయాలని ఆయన ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పలు బ్యాంకుల కంట్రోలర్లు, పలు సంక్షేమ కార్పొరేషన్ల అధికారులతో ఆయన సమావేశమై యూనిట్ల మంజూరు, గ్రౌండింగ్ తీరును సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోట అట్టడుగు వర్గాల సంక్షేమం, అభివృద్ధి విషయంలో బ్యాంకర్లు తగు రీతిలో సహకరించడం లేదని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారన్నారు. పలు కార్పొరేషన్ల ద్వారా అమలు పర్చే సంక్షేమ పథకాల యూనిట్ల మంజూరులో రూపొందిస్తున్న కార్యాచరణ ప్రణాళికలను బ్యాంకర్లు అమలు పర్చడంలో అలక్ష్యం వైఖరిని ప్రదర్శిస్తూ సామాజిక బాధ్యతను విస్మరిస్తున్నారనే ఆవేదనను ముఖ్యమంత్రి

తరువాయి 2లో

రేవంత్ రాక నాకు వ్యతిరేకం కాదు

హైదరాబాద్: రేవంత్ రాకను నేనెందుకు వ్యతిరేకిస్తానని కాంగ్రెస్ నాయకురాలు డీకే అరుణ తెలిపారు. వ్యతిరేకించేవారెవరైనా ఉంటే నా పేరు చెబుతున్నారేమో అని ఆమె అన్నారు. రేవంత్‌కు పదవులు ఇవ్వద్దని నేనెందుకంటానని ఆమె వెల్లడించారు. హైకమాండ్ ఇస్తామంటే వద్దనేవారెవరుంటారు? ఆమె వివరించారు. కొడంగల్ ఉప ఎన్నిక వస్తుందనుకోవడం లేదని చెప్పారు. కొడంగల్‌లో ఉప ఎన్నిక నిర్వహిస్తే ఫిరాయింపు ఎమ్మెల్యేలున్న అన్నీ స్థానాల్లో ఎన్నికలు పెట్టాల్సి ఉంటుందని ఆమె చెప్పుకొచ్చారు.

టేకిట్ ఈజీ

రాహుల్ గాంధీకి అరుణ్ జైట్లీ చురకలు



న్యూఢిల్లీ : నో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అంటూ విమర్శలు గుప్పించిన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీకి కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ దీటైన సమాధానమిచ్చారు.

ప్రపంచ బ్యాంకు విడుదల చేసిన ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ (వ్యాపారం చేయడం సులువు) నివేదికలో భారతదేశం 100వ ర్యాంకును సాధించింది. గత ఏడాది 130వ స్థానంలో ఉండేది. 190 దేశాలకు సంబంధించిన ర్యాంకుల్లో 30 స్థానాలు ఎగబాకడం మన దేశానికి చాలా ప్రయోజనకరమని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ గుజరాత్ ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతూ భారతదేశంలో వ్యాపారం చేయడం సులువు కాదని, పెద్ద నోట్ల రద్దు, జీఎస్‌టీ అమలు వల్ల తీవ్ర నష్టం జరిగిందని ఆరోపించారు.

దీనిపై అరుణ్ జైట్లీ ట్విటర్ వేదికగా స్పందించారు. యూపీఏ, ఎన్డీయే ప్రభుత్వాల మధ్య తేడాను వివరించారు.

యూపీఏ, ఎన్డీయే మధ్య తేడా - అవినీతి చేయడం సులువు అనే పరిస్థితి వ్యాపారం చేయడం సులువుగా మారింది అని పేర్కొన్నారు.

నృసింహ దీక్షలకు వేళాయెనే

సింహాచలం : శతాబ్దాల చరిత్ర కలిగిన శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామివారి దేవాలయంలో నృసింహ దీక్షల ప్రారంభ కార్యక్రమం ప్రారంభం కానుందని కార్యనిర్వాహణాధికారి రామచంద్రమోహన్ తెలిపారు . ఉగ్రం వీరం మహావిష్ణుం జ్వలంతం సర్వతోముఖం నృసింహం భీషణం భద్రం... మృత్యోర్మృత్యం నమామ్యమి అంటూ భక్తకోటి చేసిన నారసింహస్వామి మాల మంత్రజపంతో సింహగిరి మార్మోగనుంది . సింహాద్రిపై అప్పన్న స్వామి దీక్షా కాలం వచ్చేసింది . అప్పన్న స్వామి దీక్ష చేపట్టడం వల్ల అంతా శుభం జరుగుతుందని భక్తులు నమ్ముతున్నారు. 41 రోజుల మండల దీక్షకు 30-11-17 నుండి 08-01-18 వరకు నిర్ణయించగా, 32 రోజుల దీక్షను 6-12-17 నుండి 08-01-18 వరకు నిర్ణయించినట్లు అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మండల దీక్షలను సింహగిరిపైన నృసింహ మండపంలో ప్రారంభిస్తారు. 32 రోజుల దీక్షలను గిరిజన ప్రాంతాల్లోని భక్తుల సౌకర్యార్థం స్వామివారి ధర్మప్రచార రథంలో దేవస్థానం అర్చకులు ఆయా ప్రాంతాలకు వెళ్లి స్వయంగా విధివిధానాలు బోధించి భక్తులకు దీక్షాధారణ చేస్తారని అధికారులు స్పష్టం చేశారు. దీక్షలు విరమణ రోజున నృసింహ హోమం, మహా పూర్ణాహుతి, శాంతి కల్యాణంతో దీక్షలు పరిపూర్ణం చేయనున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. నియమాలు దీక్షలు ఆచరించే భక్తులు బ్రహ్మముహూర్తంలో నిద్రలేవాలని, నదిలోకాని, తటాకంలో కాని, బావి నీటిలో కాని స్నానమాచరించాలని, నుదుటిన తిరునామం ధరించాలని, చందనం రంగు వస్త్రాలు వేసుకోవాలని, బ్రహ్మచర్యం పాటించాలని, ప్రాతఃకాలంలోను, సాయంత్రం సంధ్యాకాలంలోను స్వామివారి సుప్రభాతం సంకీర్తనలు చేయడం, స్వామివారికి నివేదించిన ప్రసాదాన్ని మాత్రమే స్వీకరించాలని, దీక్ష విరమణ రోజున మహాపూర్ణాహుతిలో వినియోగించే ద్రవ్యాలను తిరుముడిగా సమర్పించాలని నియమాలను నిర్దేశించారు. పదేళ్లలోపు ఆడపిల్లలు, 50 సంవత్సరాలు దాటిన మహిళలు మాత్రమే దీక్షలు ఆచరించాలని స్త్రీలకు వయస్సును నిర్దేశించారు. వీటితో పాటు దీక్షా కాలంలో చేయకూడని పనులను కూడా నియమావళిలో సూచించారు. దీక్షా సమయంలో ధరించిన మాల, ప్రతివారు దీక్ష అనంతరం పూజా మందిరాల్లో భద్రపరచాలని సూచించారు. ఈ సంధర్భంగా కార్యనిర్వాహణాధికారి కోడూరి అచ్యుత రామచంద్రమోహన్ మాట్లాడుతూ నృసింహస్వామివారి దీక్షలకు విస్తృత ప్రచారం కల్పిస్తామని ప్రకటించారు. గత ఏడాది నృసింహ దీక్షలు అధికారికంగా దేవస్థానం నిర్వహించడం శుభపరిణామమని ఆయన అన్నారు. భక్తులే స్వయంగా



దీక్షలు స్వీకరించి కొన్నేళ్లుగా కొనసాగించడం జరిగిందని ఆయన చెప్పారు. నృసింహ దీక్షలు భవిష్యత్తులో లక్షలాది మంది ఆచరించే స్థాయికి రావాలని ఆయన ఆకాంక్షించారు. ఇందుకోసం దేవస్థానం శక్తివంచన లేకుండా కృషి చేస్తుందని ఇఒ భరోసా ఇచ్చారు. దీక్ష ఆచరించిన భక్తులకు ప్రత్యేకమైన సదుపాయాలు కల్పించనున్నట్లు ఆయన ప్రకటించారు. ప్రతిరోజూ స్వామివారి దర్శనభాగ్యం, రవాణా సదుపాయం ఉచితంగా కల్పిస్తామని ఆయన అన్నారు. వంద రూపాయల ప్రత్యేక క్యూలైన్లో దీక్షాపరులకు ఉచిత ప్రవేశం కల్పిస్తామని ఆయన చెప్పారు.

వాల్తేరు డిపో నుంచి కార్తీక మాస ప్రత్యేక బస్సులు

విశాఖపట్నం : ఎపిఎస్ఆర్టిసి వాల్తేరు డిపో ఆధ్వర్యంలో కార్తీకమాసాన్ని పురస్కరించుకొని ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ ఎ. గంగాధర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా ఎ. గంగధార మాట్లాడుతూ పంచారామక్షేత్రానికి సంబంధించి అమరావతి, భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారామం పుణ్యక్షేత్రాలకు గ్రూపులు లేదా విడివిడిగా వళే భక్తులు తమపేర్లను నమోదు చేసుకొవాలన్నారు. అరకువేలీ, గోవిందపురం, పుణ్యగిరి, దేవిపురం, బుషికొండ, ఎర్రదిబ్బలు, జూపార్కు, ఆర్కేబీచ్, యారాడకొండ, ముడసర్లోవ మరియు తమకు నచ్చిన పిక్నిక్ స్పాట్లకు వళ్లేవారికి ఆదివారం, సోమవారాలల్లో ప్రత్యేక బస్సు సర్వీసులు నడుపుచున్నామని వీటి సంబంధించి తమను సంప్రదిస్తే వారివారి ప్రదేశాలకు బస్సులను పంపిస్తామని తెలిపారు. మరిని వివరాలకు 7382825590, 7382913412, 7382918412 సంప్రదించవచ్చన్నారు.

దొంగతనం కేసులో నిందితులకు శిక్ష ఖరారు

రావులపాలెం : మండల పరిధి గోపాలపురంలో గత మార్చినెలలో కునూరి వెంకట సుబ్బారావు ఇంటిలో జరిగిన దొంగతనంపై పురోగతి సాధించినట్లు ఎస్సై సిహెచ్ విద్యా సాగర్ తెలిపారు. వివరాల్లోకి వెళితే ఫిర్యాది మార్చి 6న హైదరాబాద్ వెళ్ళినట్లు మూడు రోజుల తరువాత అతని మరదలు జరిగిన దొంగతనంపై సమాచారం ఇచ్చిందని, తాను ఇంటికి వచ్చి చూసేసరికి ఇంటి తలుపులు పగలుగొట్టి బీరువాలో ఉన్న బంగారు వెండి వస్తువులు, నగదు చోరీ చేసినట్లు ఫిర్యాదు చేసాడని, అనుమానితులుగా షేక్ అజీజ్‌ను చీకట్ల సతీష్ లను గుర్తించినట్లు ఆయన తెలిపారు.

ప్రారంభమైన వరి కోతలు

ఆలమూరు : ఆలమూరు మండలంలో వరికోతలు ప్రారంభమయ్యాయి. మండలంలో 11,122 ఎకరాలలో వరి ఖరీఫ్‌సాగు జరిగింది. రైతులు స్వర్ణరకం ఎక్కువగా సాగుచేసారు. ఈ సంవత్సరం ఆశాజనకంగానే పంట దిగుబడులు వుంటాయని రైతులు ఆశిస్తున్నారు. అయితే పంట చేతికొచ్చే సమయంలో వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడంతో రైతు నష్టపోవడం జరుగుతోంది. ఇప్పుడు మండలంలో పలు గ్రామాలలో పంట కోతకు రాగా కొంచెం ఆలస్యంగా ఊడ్చిన వరిచేలు వారం పదిరోజులలో కోతకు వచ్చే పరిస్థితులు వున్నాయి. అలాగే పలుచోట్ల గింజ గట్టిపడే పరిస్థితులలో వెన్నులు ఎక్కువగా వుండి వరి నేలకు ఒరిగాయి. గత కొన్ని రోజుల నుండి వాతావరణ మార్పులు జరిగి మబ్బులు వేస్తుండటంతో రైతులు కొద్దిపాటి పచ్చిగా వున్నా వరి కోతలు ప్రారంభించారు. గత నాలుగు రోజులుగా మండలంలో ప్రారంభించిన ఈ కోతలు సుమారు 10% జరిగాయని వ్యవసాయాధికారులు తెలిపారు. యంత్రాలుతో కోతలు చేస్తే పశువులకు పశుగ్రాసం ఎండుగడ్డి వుపయోగపడదని, ఖర్చు అధికంగా వున్నా కొందరు రైతులు కూలీలచే కోయించి కుప్పలు వేస్తున్నారు. ప్రస్తుతం మగకూలీ రేటు రూ.400/-, 450/-లు వుండగా ఆడకూలీ రేటు రూ. 300/-, 350/- వున్నట్లుగా పలువురు రైతులు చెపుతున్నారు. పదిరోజులు పాటు ప్రకృతి అనుకూలిస్తే 90% వరకు కోతలు పూర్తగునని పలువురు రైతులు ఆశిస్తున్నారు.

సత్యదేవున్ని దర్శించిన జెసి మల్లికార్జునరావు

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారిని తూ.గో.జిల్లా జాయింట్ కలెక్టర్ మల్లికార్జునరావు కుటుంబ సమేతముగా స్వామివారిని దర్శించారు.ఆయనకు ఆలయ మర్యాదలతో ఈవో ఈరంకి. జగన్నాధరావు స్వాగతము పలికారు.దర్శనానంతరం వేదపండితులు మహదాశీర్వాదము అందించిన ఈవో జగన్నాధరావు స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఆయన వెంట పెద్దాపురం ఆర్డీవో విశ్వేశ్వరరావు ఆరై భాస్కర ప్రసాద్ ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దేవాదాయ మంత్రికి దేవస్థానం తరుపున జన్మదిన శుభాకాంక్షలు

అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం తరుపున బుధవారం జన్మదినోత్సవం జరుపుకొంటున్న దేవాదాయ ధర్మా దాయశాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావుని పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలోని ఆయన స్వగృహము నందు అన్నవరం దేవస్థానం సహయ కార్యనిర్వహనాధికారి పిఆర్వో తులా .రాముడు, వేదపండితులు కలసి ఆయనకు వేదపండితులచే మహదాశీర్వచనముచేసి శ్రీ స్వామివారి తరపున ఆశీర్వాదము గావించి ప్రసాదాన్ని అందజేశారు.

ఏకరూప దుస్తులు పంపిణి

పెదపూడి: ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఉత్తమ విద్యను బోధిస్తున్నారని మాజీ మండల ఉపాధ్యక్షుడు ముమ్మిడి రాజబాబు అన్నారు. కాకినాడ రూరల్ మండలం గంగనాపల్లి గ్రామంలో మండల ప్రజాపరిషత్ ప్రాధమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు జానకీ బాయ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ముమ్మిడి రాజబాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ విద్య బోధిస్తున్నారని, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారని పిల్లలను తమ తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని ఆయన అన్నారు. అనంతరం 95 మంది పిల్లలకు యూనిఫామ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్ చార్జ్ సర్పంచ్ అంబటి జీవన కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

కనుల పండువగా సత్యదేవుని తెప్పోత్సవం



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి కలియుగ వె%కుంఠంగా విరాజిల్లుతున్న తూర్పు గోదావరి జిల్లా అన్నవరం సత్యదేవుని తెప్పోత్సవం ఆదివారం రాత్రి పంపా సరోవరంలో కనుల పండువగా సాగింది. మధ్యాహ్నం 3.45 గంటలకు భాజాభజంత్రీలు, వేద మంత్రాల నడుమ అనంతలక్ష్మీ సమేతుడైన సత్యదేవుడు కొండపై నుంచి కొండ దిగువున ఉన్న పవర్‌హౌస్ వద్ద సుగంధ పుష్పమాలికలతో అలంకరించిన ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై ఆశీనులు గావించారు. సాయంత్రం 5.45 గంటల నుంచి విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవాచనం, కలశస్థాపన, ప్రతిమారాధన, తులసి దాత్రి పూజను అర్చక స్వాములు ఘనంగా నిర్వహించారు. ఆషాఢ శుద్ధ ఏకాదశి (తొలి ఏకాదశి) రోజున శ్రీమహావిష్ణువు పాలకడలిలో శయనించి క్షీరాబ్ధి ద్వాదశి రోజున యోగనిద్ర నుంచి మేల్కోవడానికి ప్రతీకగా ప్రతి ఏటా విష్ణుస్వరూపుడైన సత్యదేవునికి ఈ మహోత్సవాన్ని జరిపిస్తారు.

సత్యదేవుని సన్నిధిలో బ్రహోత్సవాలు తరువాత అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే కార్యక్రమం ఇదే కావడంతో అధికారులు దీనికి తగ్గ రీతిలో విస్తృత ఏర్పాట్లు చేశారు. పూజలనంతరం క్షేత్ర పాలకులైన సీతారాముల సమక్షంలో స్వామి అమ్మవార్లను విద్యుద్దీపకాంతుల నడుమ ఏర్పాటు చేసిన హంసవాహనంలో ముమ్మూరు పంపా సరోవరంలో విహరింపచేశారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రం నలుమూలల నుంచి విచ్చేసిన అశేష భక్తజనం ప్రత్యేక్షంగా తిలకించారు. సుమారు 30 వేల మంది భక్తులు విచ్చేసినట్టు ఆలయ వర్గాలు పేర్కొన్నాయి.ఈ కార్యక్రమంలో ఈవో ఈరంకి.జగన్నాధరావు.చైర్మన్ ఐవి రోహిత్, పిఆర్వో తులా.రాముడు, పాలకమండలి సభ్యులు, మరియు ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

నిరుద్యోగులకు ఉపాధి హామీ అభూతకల్పనే

చేసుకునేందుకు భారత్ అనువుగా లేదు. పెద్ద నోట్ల రద్దు, జీఎస్‌టీ కారణంగా దేశ ఆర్థిక వ్యవస్థ ఆందోళనకర పరిస్థితుల్లో ఉంది. అని రాహుల్ విమర్శించారు.

ఆర్టీసీ బస్సు డ్రైవర్లుగా 50 శాతం మహిళలే

కార్యక్రమంలో భాగంగా భారీ వాహనాల్లో ఉచితంగా మహిళలకు డ్రైవింగ్ ఇవ్వడమే కాకుండా.. ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ కూడా ఇవ్వనున్నారు. చైనా, బ్రిటన్, ఇటలీలలో మహిళలు బస్సు డ్రైవర్లుగా ఉన్నారు. ప్రభుత్వం రవాణా ఏజెన్సీలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించిన తొలి రాష్ట్రంగా కర్ణాటక పేరులోకి రానుందని రెవన్నా చెప్పారు. ఈ ఉద్యోగాలను స్వీకరించడానికి మహిళలను ప్రోత్సహించాలని, అందుకోసం ఓ స్పెషల్ పాలసీ కావాలని మంత్రి చెప్పారు. త్వరలోనే అభ్యర్థులను పిలిచి ట్రైనింగ్ ఇవ్వనున్నట్టు కేఎస్ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ఆర్ ఉమాశంకర్ తెలిపారు. కేఎస్ఆర్టీసీ, బీఎంటీసీ ఇలా నియామకాలు చేపట్టడం తొలిసారి కాదు. ఇతర ప్రభుత్వ ఉద్యోగం మాదిరిగా అంతకముందు కూడా 30 శాతం డ్రైవర్ పోస్టులను మహిళలకే కేటాయించారు.

నేరం రుజువైతే జీవిత కాల నిషేధం

చేయకుండా జీవిత కాలం పాటు నిషేధం విధించాలని తెలిపింది. అయితే కేంద్ర ప్రభుత్వం దీనికి విరుద్ధమైన అఫిడవిట్‌ను దాఖలు చేసింది. పిటిషనర్ విజ్ఞప్తిని అమలు చేయడం సాధ్యం కాదని తెలిపింది. ఈ పిల్‌ను తోసిపుచ్చాలని కోరింది.

భారీ స్థాయిలో సంక్షేమ పథకాల యూనిట్ల గ్రౌండింగ్ మేళా

వ్యక్తం చేశారన్నారు. ఫలితంగా ప్రభుత్వం మంజూరు చేస్తున్న పలు బ్యాంకు లింక్డు యూనిట్లు బ్యాంకర్ల అలక్ష్యం వల్ల నీరుగారిపోతున్నాయంటూ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. పలు బ్యాంకు లింక్డు పథకాలు బ్యాంకర్ల వద్ద పెండింగ్‌లో ఉండిపోతూ యూనిట్ల స్థాపనకు నోచుకోపడం లేదన్నారు. లబ్ధిదారులు బ్యాంకర్ల చుట్టూ పలు సార్లు ప్రదక్షిణ చేస్తూ విసిగివేసారిపోతున్నారన్నారు. ఈ విషయంలో ఇక ఏమాత్రం ఉపేక్షించే ప్రసక్తి లేదని, అలక్ష్యం ప్రదర్శించే బ్యాంకర్లపై కఠిన చర్యలు తీసుకుంటామన్న ఆయన హెచ్చరించారు. ఇదే తీరు కొనసాగితే కేంద్ర ఆర్థిక సేవల శాఖ, రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీకి ఫిర్యాదు చేస్తూ బ్యాంకర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రాష్ట్రంలోనే అత్యంత మెరుగైన అభివృద్ధి రేటును నమోదు చేసుకుంటున్న విశాఖ జిల్లా ఈ పథకాల మంజూరులో 11వ స్థానంలో నిలవడంపై ప్రిన్సిపాల్ సెక్రటరీ రావత్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గత ఏడు మాసాల కాల వ్యవధిలో కేవలం 31 శాతం లక్ష్యాలను సాధించడంపై బ్యాంకర్ల తీరును తప్పుపట్టారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ విశాఖ బ్యాంకు కేవలం 3 శాతం లక్ష్యాలను సాధించడంపై జిల్లా కంట్రోలర్ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఆంధ్ర బ్యాంకు 22 శాతం, జిల్లా సహకార బ్యాంక్ 51 శాం, కెనరా బ్యాంక్ 52 శాతం లక్ష్యాలను సాధించడంపై తప్పుపట్టారు. లీడ్ డిస్ట్రిక్ట్ బ్యాంక్ అయిన ఎస్‌బిఐ కూడా 25 శాతం లక్ష్యాన్ని సాధించడంపై అసంతృప్తిన వ్యక్తం చేశారు. ఈ నెల 15వ తేదీలోపు శత శాతం యూనిట్లను మంజూరు చేయాలని లేని పక్షంలో పరిణామాలు తీవ్రంగా ఉంటాయని బ్యాంకర్లను హెచ్చరించారు.

సూటు బూటు వేసుకుని వచ్చే వారికి బ్యాంకర్లు రుణాలను మంజూరు చేసే విధానానికి స్వస్తి పలకాలని, సమాజంలో బడుగు, బలహీన వర్గాల సంక్షేమాన్ని, అభివృద్ధిని కాంక్షిస్తూ వారికి కూడా తగిన స్థాయిలో రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లకు ఆయన సూచించారు. అప్పుడే బ్యాంకర్లు సామాజిక బాధ్యత నిర్వహించిన వారవుతుతారన్నారు.

జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ జి. సృజన, అదనపు సంయుక్త కలెక్టర్ ఎ. శిరి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శరత్ బాబు, జిల్లా సాంఘిక స7ంమ ఉప సంచాలకులు డి.వి. రమణమూర్తి, ఎస్.సి .కార్పొరేషన్ ఇ.డి. మహాలక్ష్మి, జిల్లా వెనుకబడిన తరగతుల సం7ంమ శాఖ ఉప సంచాలకులు నాగేశ్వరరావు, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి భవాని, ఎస్.టి. బి.సి. కార్పొరేషన్లు అధికరులు, పలు బ్యాంకుల కంట్రోలర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

విశాఖ స్టీల్ ప్లాంట్‌పనితీరు భేష్

టర్బో బ్లోయర్ బ్లాస్ట్ ఫర్నేష్-3కి కోల్డ్ బ్లాస్ట్‌ను అనుసంధానిస్తుందన్నారు.

స్టీల్ ప్లాంట్ బ్రాండ్ అంబాసిడర్,

బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పి.వి.సింధుకు ఘన సత్కారం

వైజాగ్ స్టీల్ ప్లాంట్ బ్రాండ్ అంబాసిడర్, ప్రపంచ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పి.వి.సింధును ఘనంగా సత్కరించారు. స్టీల్ ప్లాంట్ ఎం.పి.హాల్‌లో జరిగిన కార్యక్రమంలో కేంద్ర ఉక్కు శాఖ మంత్రి చౌదరిభీరేందర్ సింగ్ బ్యాడ్మింటన్ కోచింగ్ క్యాంపును ప్రారంభించారు. అనంతరం బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పి.వి.సింధుకు జ్ఞాపికనిచ్చి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి.వి.సింధును ఆర్.ఐ.ఎన్.ఎల్ విశాఖ ఉక్కు యాజమాన్యం బ్రాండ్ అంబాసిడర్‌గా గుర్తించడం అభినందనీయమని అన్నారు. సింధు బ్యాండ్మింటన్‌లో మరింత రాణించాలని, దేశానికి పేరు తేవాలని ఆకాంక్షించారు. క్రీడల అభివృద్ధికి విశాఖ ఉక్కు మరింత ప్రోత్సాహం ఇవ్వాలని సూచించారు. అనతంరం స్టీల్ ప్లాంట్ సి.యం.డి. మధుసూధన్ కేంద్ర మంత్రి చౌదరి భీరేందర్ సింగ్ ఘనంగా సన్మానించారు.

పచ్చనోట్లు కోసం ప్రభుత్వ స్థలాలకు చిచ్చు

- హరతికర్పూరములా కరిగిపోతున్న సర్కార్ స్థలాలు

- చోద్యం చూస్తున్న రెవిన్యూ యంత్రాంగము - ప్రభుత్వస్థలములో బోర్డులు ఎక్కడ?

పరవాడ: పరవాడ మండ లములో గల ప్రభుత్వ స్థలములో హెచ్చరిక బోర్డులు కానరాలేదు. ప్రభుత్వభూమిలో అక్రమాలను అడ్డుకుంటాము. ప్రభుత్వభూములు రక్షణే మా ధ్యేయం అనే రెవిన్యూ అధికారులు సిబ్బంది మాత్రం ప్రస్తుతము ప్రభుత్వ భూములు అన్యాక్రాంతము అయిపోతు ఉంటే తమకు పట్టనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. కొంతమంది బడాబాబులు ప్రభుత్వ స్థలాలకు, ఆక్రమణనకు స్కెచ్ వేస్తుంటే వారికి రెవిన్యూ అధికారుల్లో క్రింద స్థాయి ఉద్యోగులు కొందరు పచ్చనోట్లు కోసము ఆశపడి వారికి కొమ్ము కాస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటీవల కాలములో పరవాడ సర్వేనెంబర్ పదకుండు లో గల ప్రభుత్వ స్థలమును చదునుచేసి ఇళ్ళు నిర్మించడానికి కొందరు స్కెచ్ వేశారు. మరియు సర్వేనెంబర్ ఒకటిలో గల ప్రభుత్వ స్థలములో చదునుచేసి గ్రావెల్ ను వేశారు. ఇక్కడ ఇంత తతంగము జరుగుచున్న రెవిన్యూ అధికారులు మాత్రము నిమ్మకు నీరెత్తిన్నట్లు వ్యవహరిస్తు న్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. కాగా ఈ స్థలములో ప్రభుత్వ హెచ్చరిక బోర్డులు వేయ లేదు. ఇది ఇలా ఉంటే భూఅక్రమణలకు పాల్పడ్డ వారిపై క్రిమినల్ కేసులు పెట్టాల్సిన అధికారులు మాత్రము అక్రమణదారులును హెచ్చరించి వదిలేస్తున్నారు. వారి కొంతకాలము ఆక్రమణను సక్రమం చేసుకున్న పరిస్థితులు మండలములో చాలా ఉన్నాయి.

దానికా చక్కటి నిదర్శనమే పరవాడ సర్వేనెంబర్ పదకుండులో ఒక వ్యక్తి ప్రభుత్వస్థలమును అక్రమించుకొని ఇళ్ళు కట్టడానికి కొండను చదును చేశారు. దీనిపై రెవిన్యూ అధికారులుకు సమాచారము వెళ్ళింది. వెంటనే స్పందించిన రెవిన్యూ అధికారులు పనికి అడ్డుకట్టవేసి హెచ్చరించి వదిలేసారు. కాగా పోయిన అదివారము మరలా ఆ వ్యక్తి ఆ స్థలములో ఇళ్ళుకట్టడానికి స్కెచ్ వేసాడు.

ఇక్కడ ఇంత తతంగము జరుగుచున్న సర్కార్ స్థలములో హెచ్చరిక బోర్డులు కానరాలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైన రెవిన్యూ అధికారులు స్పందించి ప్రభుత్వ స్థలములను ఆక్రమణకు గురి కాకుండా చూసి ప్రభుత్వ స్థలములో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తారో లేక బడాబాబులుకు వత్తాసు పలుకుతారో వేచిచూడవల్సిందే!

విశాఖలో జాతీయ అంతర్‌జిల్లా జూనియర్ అథ్లెటిక్స్ మీట్

- నవంబర్ 24, 25, 26 తేదీల్లో నిర్వహణకు ఏర్పాట్లు
- క్రీడాకారులకు చక్కని వసతి, రవాణా, భోజన సదుపాయాలు కల్పనకు చర్యలు
- జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ జి.సృజన

విశాఖపట్నం: జాతీయ అంతర్‌జిల్లా జూనియర్ అథ్లెటిక్స్ క్రీడల నిర్వహణకు విశాఖనగరం మరొకసారి వేదిక కానున్నది. గత ఏడాది నవంబరు 18,19,20 తేదీలలో మూడు రోజుల పాటు విశాఖలో విజయవంతంగా క్రీడలను నిర్వహించడంతో ఈ ఏడాది కూడా విశాఖలోనే నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ జి.సృజన తెలిపారు. నిర్వహణ ఖర్చులను తగ్గించుకుంటూ గత ఏడాది కంటే మరింత బ్రహ్మాండంగా ఈ ఏడాది క్రీడలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆమె ఆదేశించారు. బుధవారం తన ఛాంబరులో సంబంధిత అధికారులతో ఆమె సమావేశమై నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లను చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో నిర్వహించిన క్రీడలకు వెచ్చించిన నిధులు ప్రభుత్వం పూర్తిస్థాయిలో మంజూరు చేయలేదన్నారు. క్రీడాకారులకు వసతి సమకూర్చేందుకు గతంలోని కళాశాలలు కాకుండా మరో కొన్ని కళాశాలలను వసతి సౌకర్యాల ఏర్పాటుకు ఎంపిక చేయాలని అధికారులకు ఆమె సూచించారు. ప్రారంభోత్సవ, ముగింపు వేడుకలను నిరాడంబరంగా నిర్వహించాలని, వీటి నిర్వహణ పనులను ఈమెంట్ మేనేజర్‌కు అప్పగించే విధానానికి స్వస్తి పలకాలన్నారు. ఒక యాంకర్‌ను నియమించుకుని అధికారులే ఈ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి జూన్ గ్యాలియట్, ఎస్‌డిసి సత్తిబాబు, జివియంసి అదనపు కమిషనర్ మూర్తి, డిఎస్‌ఓ నిర్మలాభాయి, ప్రాంతీయ రవాణా ఇన్‌స్పెక్టర్ ఖాన్, వి.మణిరామ్, ఎ.బాబ్జీ తదితరులతో పాటు పలు ప్రైవేటు కళాశాలల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

నేరస్తులు చిక్కారు

గేదెలరాజు హత్య కేసులో ముగ్గురు నిందితులు

మీడియా ముందు నిందితులను ప్రవేశపెట్టిన జాయింట్ పోలీసు కమిషనర్

విశాఖపట్నం : విశాఖలో సంచలనం సృష్టించిన గాజువాక రౌడీషీటర్ గేదెల రాజు హత్యకు ముగ్గురే ప్రధాన కారణమని జాయింట్ పోలీసు కమిషనర్ దాడి నాగేంద్ర కుమార్ పేర్కొన్నారు. బుధవారం పోలీసు కాన్ఫరెన్స్ హాల్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి హత్యోదంతం వివరిస్తూ ఇందులో ప్రధాన నిందితులు ఏ1 ముద్దాయి దాసరి రవిబాబు, ఏ2 (క్షత్రియ భేరి ఎడిటర్) భూపతిరాజు శ్రీనివాసరాజు. దామా సుబ్బారావుతో పాటు 10మంది ముద్దాయిలను అరెస్టు చేసినట్లు ఆయన వివరించారు. ముద్దాయిలతో పాటు కారు డ్రైవర్ కేశవ్‌ను కూడా మీడియా ముందు హాజరుపర్చారు. గేదెల రాజు హత్య కేసుకు ఈ ముగ్గురు నిందితులే ప్రధానులని అన్నారు. పద్మలత హత్య కేసులో డీఎస్పీ దాసరి రవిబాబును, బుచ్చిరాజుపాలెంలోని స్థలం వివాదంలో భూపతిరాజు శ్రీనివాసరాజును, మాతృశ్రీ లేఅవుట్ అవకతవకలు విషయంలో దామా సుబ్బారావును డబ్బుల కోసం బ్లాక్‌మెయిల్ చేస్తున్న గేదెల రాజు అడ్డు తొలగించేందుకు ముగ్గురూ కలిసి పథకం ప్రకారం హత్య చేశారని తెలిపారు. గేదెల రాజు, దామా సుబ్బారావు భూపతి రాజు రియల్ ఎస్టేట్ వ్యాపారంలోని, ప్రైవేట్ ల్యాండ్ సెటిల్‌మెంట్‌లు కలిసి చేసేవారు. అప్పటి ఏసీపీగా వున్న దాసరి రవిబాబుకి కూడా వీరితో పరిచయాలున్నాయి. అప్పటి నుంచే రవిబాబు, దామా సుబ్బారావు చేస్తున్న అవినీతి ఆర్థిక లావాదేవీలుగురించి మొత్తం గేదెల రాజు, భూపతిరాజులకు తెలుసు. దామా రియల్ ఎస్టేట్ అండ్ బిల్డర్స్ పేరిట వ్యాపారం ప్రారంభించిన దామా సుబ్బారావు మాతృశ్రీ హౌస్ బిల్డింగ్ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షునిగా వుంటూ ఎన్నో అక్రమాలకు పాల్పడ్డాడు. గేదెల రాజు భూపతి రాజుతో కలిసి పరిచయం పెంచుకున్న దామా ఏసీపీగా వున్న దాసరి రవిబాబుతో కూడా పరిచయం ఎక్కువ పెంచుకుని మరిన్ని అక్రమాలకు పాల్పడ్డాడు. ఇదిలా ఉండగా పద్మలత హత్యకేసులో దామా సుబ్బారావు పాత్ర వుందని తేలింది. పద్మలతను హత్య చేసేందుకు కోటి రూపాయలకు ఒప్పందం చేసుకున్న రవిబాబుకు రూ. 50 లక్షలు పైనాన్స్ దామా సుబ్బారావు చేశాడు. వీరు చేస్తున్న మోసాలను పసిగట్టిన గేదెల రాజు ప్రశ్నించాడు. ఈ విషయాన్ని బైటపెడతానని బెదిరించడంతో విసుగుచెంది హత్య చేసేందుకు పథక రచన చేశారు. గేదెల రాజుతో ఎప్పటికైనా ఇది ఇబ్బంది కలిగించే విషయమేనని ముగ్గురికి అతనితో సమస్య ఉండడం ముందుగా అతని హత్యకు పథకంపన్నారు. దీంతో భూపతిరాజు తన కార్యాలయంలోనే గేదెల రాజును హత్య చేసి చివరకు పోలీసులకు చిక్కారు. ఈ కేసులో ఇప్పటికి మొత్తం 13 మందిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించి మరికొంతమందిని పోలీసులు విచారణ చేస్తున్నారు.

అయితే గేదెల రాజు ఫోన్ మాత్రం ఇంకా పోలీసులకు దొరకలేదు. ఆయన ఫోన్ చిక్కితే వీరి సంభాషణలు బయటపడే అవకాశాలున్నాయి.

రోడ్డు భద్రతా వారోత్సవాలపై
అవగాహన కల్పించాలి

ఎస్ఐ ప్రభాకర్‌రెడ్డి

మూడురోడ్ల కూడలిలో నిబంధనలు, ప్లకార్డులు ప్రదర్శించిన ఎస్ఐ

సబ్బవరం: రోడ్డు భద్రతా వారోత్సవాలపై వాహనదారులకు అవగాహన ఎస్ఐ ప్రభాకర్‌రెడ్డి కల్పించారు. మండల కేంద్రంలో మూడురోడ్లు కూడలిలో పోలీసులు ఆధ్వర్యంలో భద్రతా వారోత్సవాలు భాగంగా బుధవారం ఎస్ఐ ప్రభాకర్‌రెడ్డి పాల్గొని ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరారు. కారు నడిపేవారు సీటు బెల్ట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వల్ల అత్యధిక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రతి ఒక్క వాహనదారుడు విధిగా డ్రైవింగ్ లైసెన్స్, సీబుక్, ఇన్స్యూరెన్స్ సర్టిఫికెట్లు కలిగి వుండాలన్నారు. ఇవి కల్గి వుండకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం ట్రాఫిక్ నిబంధనలు ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ డి.శ్రీనువాసరాజు, హైవే ఎస్ఐ త్రినాధ్‌రావు, బి.నర్సింహులు, సిబ్బంది నాయకులు, పాలవెల్లి రమేష్, రాము, అప్పలనాయుడు, వివేకానంద స్ఫూర్తి అధ్యక్షుడు శ్రీనివాసవర్మ, వనం సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

సింహాద్రినాధుని
హుండీ ఆదాయం రూ.49.34 లక్షలు

సింహాచలం : సింహాద్రినాధుని హుండీ ఆదాయం రూ. 49,34,644లక్షలు లభించింది . భక్తులు స్వామివారిపై ఉన్న భక్తీ కొలది ముడుపులు, కానుకలు, మొక్కుబడుల రూపంలో బంగారం 0.079.500 గ్రాములు, వెండి 5కేజీల500గ్రాములు 15 రోజులకు సమర్పించారు. హుండీ లెక్కింపులో ప్రత్యేక ఆకర్షణగా వెండిపై బంగారుపూత వేసిన కంఠమాల. రూ.కొత్త 50/-, 200/- రూపాయిలానోట్లు భక్తులు కానుకలుగా స్వామివారికి సమర్పించారని కార్యనిర్వాహణాధికారి కోడూరి అచ్యుత రామచంద్రమోహన్ తెలిపారు. హుండీ లెక్కింపులో ఆలయ సిబ్బందితోపాటు శ్రీహరి, శ్రీహరి సేవా సంస్థలు పాల్గొన్నాయి .

కార్పొరేట్ ఐక్యూ సంస్థ ప్రారంభం

విశాఖపట్నం: ఉన్నత చదువులు అభ్యసించిన నిరుద్యోగులకు కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగాలు కల్పించే ధ్యేయంతో కార్పొరేట్ ఐక్యూ సంస్థను ప్రారంభించినట్లు ఆ సంస్థ డైరెక్టర్ పి.హరిగోపాల్ తెలియజేశారు. విజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థలకు సరైన శిక్షణ, నైపుణ్యం, అనుభవం గల అభ్యర్థులు లభించక పోవడం వలన చాలామంది చదువుతున్న వారికి ఉద్యోగావకాశాలు కల్పించడం లేదని తెలిపారు. దీనివలన నిరుద్యోగులు అవకాశాలను కోల్పోతున్నారని పేర్కొన్నారు. ఇటువంటి వారికి కార్పొరేట్ ఐక్యూ సంస్థ ద్వారా తగిన శిక్షణ, ఉద్యోగ కల్పన చేయడంతో పాటు కార్పొరేట్ కంపెనీలతో సంప్రదింపులు జరిపి ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నామని చెప్పారు. నేడు డిజిటల్ మేకింగ్ అనే అంశంపై వర్క్‌షాప్‌ను రైల్వే డిఆర్ఎం కార్యాలయం ఎదురుగా ఉన్న అక్షయ హోటల్‌లో ఉదయం 9గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమా వేశంలో రాఘవేంద్ర, ఎన్.ఎస్.సిన్హా, రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 4న
నిత్య అన్నదాన కార్యక్రమం

సమావేశంలో మాట్లాడుతున్న సనపల బంగారురాజు

మాధవధార : మాధవధార అయ్యప్ప సేవా సంఘం ద్వారా మాల ధరించిన భక్తులకు ఈ నెల 4వ తేది నుండి నిత్యం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మాధవధార అయ్యప్ప సేవా సంఘం గౌరవ అధ్యక్షులు సనపల బంగారురాజు తెలిపారు. ఈ సంద ర్భంగా బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ మాధవధారలో గల కుంచమాంబ అమ్మవారి దేవాలయం ఎదురుగా ఎర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి యేడాది నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాలధారణ ధరించిన అయ్యప్పస్వామి భక్తులు నిత్య అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించాలని కోరారు. 41 రోజుల పాటు నిత్యం అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజాలు, హరతి ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం అయ్యప్పస్వామి పిఠాన్ని ఎర్పాటు చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం గురుస్వామి మెజ్జాడ కిషోర్‌కుమార్ అద్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సేవకులు సనపల పాండురంగారావు, గొండు అచ్యుతరావు, పూజారి ఉదయ్‌కుమార్, మూల రాము, సనపల అప్పలస్వామి, పేడాడ సత్యనారాయణ, వావిల పల్లి శ్రీనువాసరావు, ఎన్‌టిఎస్.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గొర్లివానిపాలెం గ్రామంలో కార్తీక వనభోజనాలు ప్రారంభించిన

ఎంపీపీ గొర్లి ఉమామహేశ్వరరావు

వనభోజనాలు ప్రారంభించిన ఎంపీపీ గొర్లి ఉమామహేశ్వరరావు, అచ్చింనాయుడు

సబ్బవరం: మండలంలో గొర్లివానిపాలెం గ్రామంలో కార్తీక తొలి ఏకాదశి సందర్భంగా బుధవారం ఉమా రామలింగేశ్వర ఆలయంలో ఆలయ ధర్మకర్త గొర్లి అచ్చిమనాయుడు దంపతులు, ఎంపీపీ గొర్లి ఉమామహేశ్వరరావు దంపతులు దామోదరుడుకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మరియు ఆలయ ప్రాంగణంలో వున్న ఉసిరిచెట్టుకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం వన భోజనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఏటా కార్తీక వనభోజనాలు తొలి ఏకాదశినాడు నిర్వహిస్తున్నామని అన్నారు. అన్నం పరబ్రహ్మం స్వరూపమని అన్నారు. అన్ని దానంలో కంటే అన్నదానం మహా గొప్పదని అన్నారు. కార్తీక మాసంలో ఉసిరిచెట్టు కింద వన భోజనం చేయడం వల్ల ఆయురారోగ్య ఐశ్వర్యంలు కలుగుతాయని అన్నారు. ముందుగా అయ్యప్పస్వాములు, భవానీలకు వన భోజనాలు ప్రారంభించారు. వందలాదిమంది భక్తులు, మహిళలు ఈ వనసమారాధన లో పాల్గొన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కల్గకుండా ఏర్పాట్లు ఆలయ కమిటీ వారు చేశారు.

నవంబరు 3న
విద్యార్థి, యువజన సభను జయప్రదం చేయండి

- డివైఎఫ్ఐ నగర కార్యదర్శి కృష్ణారావు

విశాఖపట్నం : నాణ్యమైన విద్య, ఖాళీపోస్టుల భర్తీకై నవంబరు 3న జివిఎంసి గాంధీవిగ్రహం వద్ద ఉదయం 10 గంటలకు జరిగే విద్యార్థి, యువజన సభను జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ నగర కార్యదర్శి వి.కృష్ణారావు యువతీ, యువకులకు పిలుపు నిచ్చారు. గత నెల 24న శ్రీకాకుళంలో ప్రారంభమైన యువజన యాత్ర విజయనగరం జిల్లా, విశాఖపట్నం రూరల్, ఏజెన్సీ ప్రాంతాలలో విద్యార్థులను, నిరుద్యోగులను కలుసుకొని ప్రభుత్వ విధానాలను వివరిస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో, కేంద్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వాలని, ప్రభుత్వ విద్యను పగడ్బంధీగా అమలు చేయాలని తదితర డిమాండ్లతో ఈ సభ జరుగుతున్నది. ఈ సభకు ముఖ్యవక్తగా మాజీ ఎమ్మెల్సీ, వివిధ పోటీపరీక్షలకు నిష్ణాతులైన కె.ఎస్.లక్ష్మణరావు హాజరవుతున్నారు.

వక్తలుగా డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఎం.సూర్యారావు, ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర అధ్యక్షులు రాము తదితరులు పాల్గొని ప్రసంగిస్తారు. ఈ సభలో విద్యార్థులు, యువతీ, యువకులు, నిరుద్యోగులందరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

పెదముషిడివాడలో ఇంటింటికి తెలుగుదేశం

పరవాడ:పరవాడ మండలము పెదముషిడివాడ గ్రామంలో బుధ వారము ఇంటిఇంటికి తెలుగు దేశము కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరము ఇంటింటికి వెళ్ళి రాష్ట్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిన సంక్షేమ పధకాలు అన్ని ప్రజలకు అందుతున్న యో లేవో అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గంగిరెడ్లె రవి మరియు అధిక సంఖ్యలో నాయకులు కార్య కర్తలు పాల్గొన్నారు.

ఈ ఏడాదిలోగా మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయాలి

పార్వతీపురం: మండలంలోని అన్ని పంచాయితీల్లోనూ ఈఏడాది అంతానికి మరుగు దొడ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని మండల ప్రత్యేకాధికారి,ఆరడబ్ల్యూఎస్ ఇఇ టిగాయత్రి దేవి అన్నారు.

బుధవారం నాడు మండల కార్యా లయంలో ఎంపిపి హరిప్రియాధాట్రాజ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ ఈ సంవత్సరం డిసెంబర్ 31నాటికి జిల్లాలోని అన్ని పంచాయితీలను ఒడిఎఫ్‌లుగా చేయాలని జిల్లాకలెక్టర్ కృత నిశ్చయంతో ఉన్నారని అందుకు ప్రతి మండలం లోని అన్ని గ్రామాల్లోనూ గతనెల 25న మరుగుదొడ్ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయని అధికారులు సమిష్టి బాధ్యత వహించి నిర్మాణాలను వేగవంతం చేయాలని కోరారు

విజిలెన్స్ శాఖపై విద్యార్థులు
అవగహన కలిగి ఉండాలి

విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ డిఎస్పి సి.ఎంనాయుడు

విశాఖపట్నం : విద్యార్థి దశ నుండే విజిలెన్స్ శాఖపై విద్యార్థులు పూర్తి స్థాయి అవగహన కలిగి ఉండాలని విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ డి.ఎస్ .పి సి.ఎం నాయుడు అన్నారు . ఈమేరకు విజిలెన్స్ 2017 వారాంతరపు అవగహన కార్యక్రమంలో బాగంగా అక్కయపాలెం ప్రభుత్వ పాఠశాల లో విజిలెన్స్ శాఖ పనితీరుపై బుదవారం ఉదయం విద్యార్థులకు అవగహన కల్పించారు . ఈసందర్భగా ఆయన మాట్లడుతూ అవినీతిని రూపుమాపెదశగా ప్రతి ఒక్కరు కృషి చేయలన్నారు. కార్యక్రమంలో బాగంగా మై విజన్ అండ్ కరెప్షన్ ఫ్రీ ఇండియ పేరిట విద్యార్థులకు వ్యచరచన పోటీలను నివహించారు. కార్యక్రమంలో విజిలెన్స్ సి.ఐలు, ఎస్ఐలు, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

20వవార్డులో దువ్వి రఘురాంకు
సీఎం సహాయ నిధి రూ.30వేలు చెక్కు అందజేత

ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్

విశాఖపట్నం: పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం ఏడాదికి రూ.10వేల కోట్లు ఖర్చు చేస్తుందని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ వెల్లడించారు. టీడీపీ ప్రభుత్వానికి పేదల ప్రాణాలే ముఖ్యమని ఉద్ఘాటించారు. పేద ప్రజలు, వైద్యం, మందుల ఖర్చులకు కష్టాలు పడకూడదనే ఉద్దేశ్యంతో ఎన్టీఆర్ ఆరోగ్యసేవ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అండగా నిలుస్తున్నట్లు తెలిపారు. నాలుగు రోజుల్లోనే విశాఖ దక్షిణంలోని కొంతమంది పేదల వైద్యానికి, మందులకు రూ.25 లక్షల సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశామని తెలిపారు. 20వవార్డు మహారాణి పేటకు చెందిన దువ్వి రఘురాం మంచాన పడ్డాడు. పేదరికం కారణంగా వైద్యం, మందుల ఖర్చులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆయన దయనీయ పరిస్థితిని గురించి తెలుసుకున్న ఎమ్మెల్యే వాసుపల్లి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వారికి చేయూత అందించారు.

రూ.30వేల చెక్కును బుధవారం ఆయనకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు బొట్టా పరదేశియాదవ్, కేదారి లక్ష్మి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

విజయభాను సంపాదకీయం

మాదక జాడ్యం

అమెరికాలోనే కాదు వర్ధమాన సమాజాలలో కూడా మాదకద్రవ్యాల వాడకం ఇప్పటికే పెద్ద సమస్యగా ముందుకు వచ్చింది. ఈ జాడ్యం పెచ్చుమీరక ముందే మరింత అప్రమత్తంగా వ్యవహరించడం అవసరం. మన దేశంలో మాదక ద్రవ్యాల వాడకం ఎంతగా పెరిగిపోయిందో గతేడాది కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో వెల్లడించిన వివరాలను బట్టి తెలుస్తున్నది. మాదక ద్రవ్యాల వాడకం మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్, తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో విపరీత స్థాయికి చేరుకున్నది. మాదక ద్రవ్యాలు లేదా మద్యపానం వల్ల రోజుకు పది మంది ఆత్మహత్య చేసుకుంటున్నారు. ముసుగులో యువత జీవితాలను, ప్రాణాలను బలిగొంటున్న మాదకద్రవ్యాల (ఓపియాడ్స్) మహమ్మారిని రూపుమాపడానికి అమెరికా ఎట్టకేలకు ఒక ముందడుగు వేసింది. అమెరి కా అధ్యక్షుడు ట్రంప్ గురువారం ఈ ఓపియాడ్ మహమ్మారిని ప్రజారోగ్య అత్యవసర పరిస్థితిగా ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలు తమ శక్తియుక్తులను ఉపయోగించి ఈ మహమ్మారిని రూపుమాపాలని ఆయన ఆదేశించారు. ఓపియాడ్ సంక్షోభాన్ని వివరిస్తూ- ఇవి మోతాదు మించడం వల్ల గత ఏడాది 64 వేల మంది మరణించారని, సగటున రోజుకు 175 మంది, గంటకు ఏడుగురు ప్రాణాలు కోల్పోతున్నారని వెల్లడించారు. మన సమాజాలను ఈ మహమ్మారి నుంచి విముక్తం చేయాలని, మన తరంతోనే ఇది అంతమైపోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఓపియాడ్స్ వాడకాన్ని అరికట్టడంపై ట్రంప్‌కు ఉన్న చిత్తశుద్ధి ఎంత అనే విమర్శలు కూడా వెంటనే వచ్చాయి. ఈ మహమ్మారిని అరికడుతామని ప్రకటించారే తప్ప, ఇందుకు నిధులు కేటాయించలేదని విమర్శకులు అంటున్నారు. సరిహద్దు ఆవల నుంచి ఈ మాదక ద్రవ్యాలు అమెరికా వీధుల్లోకి ప్రవహిస్తున్నందు వల్ల మెక్సికో సరిహద్దు దగ్గర గోడ కడుతాన ని కూడా ట్రంప్ ఇదే సందర్భంగా అన్నారు. చైనా నుంచి దిగుమతి అవుతున్న ఒక రకమైన మాదక ద్రవ్య ఔషధాన్ని కూడా నిషేధించవచ్చు. ట్రంప్ అంతరంగంలో ఏమి ఉన్నప్పటికీ ఈ మహమ్మారిని అరికట్టాలని ప్రభుత్వ సంస్థలను ఆదేశించడం హర్షణీయమే. అమెరికా సమాజాన్ని పీడిస్తున్న ఈ సమస్యను గుర్తించి ఆదేశాలు జారీ చేయడం నిష్ప్రయోజనం మాత్రం కాదు. అమెరికా సమాజం ఉద్యమ స్థాయిలో మాదక ద్రవ్యాలపై పోరాటం సాగించడానికి ఇది ఆరంభం కావాలె. ఓపియాడ్ సంక్షోభం అమెరికా సమాజాన్ని ముంచెత్తిన తీరు వర్ధమాన దేశాల ప్రజలు కూడా గమనించదగినది. కొన్ని రకాల మాదక ద్రవ్యాలను వైద్యులు ఔషధాలుగా రోగులకు సూచిస్తున్నారు. వీటిని నొప్పి నివారణ ఔషధాలుగా వాడటం మొదలైంది. రోగులు ఔషధంగా సేవించి, ఆ తరువాత దానికి బానిసల పుతున్నారు. క్రమం గా వైద్యుల సూచన లేకుండానే వీటిని వాడుతున్నా రు. రోగులు కాకపోయినప్పటికీ, అక్రమంగా అనేక మంది వీటిని వాడుతూ వ్యసనపరులవుతున్నారు. ఓపియాడ్ వాడకం పెరుగడం వెనుక పకడ్బందీగా సాగిన వ్యాపార పన్నాగం ఉన్నది. 1996-2001 మధ్యకాలంలో ఒక ప్రముఖ ఔషధ కంపెనీ వైద్యులకు నలభైకి పైగా సదస్సులను ఏర్పాటు చేసింది. సుందర ప్రదేశాలలో ఏర్పాటుచేసిన ఈ సదస్సుల లో కొత్త ఔషధం అంటూ ఆక్సికాంటిన్ అనే మాద కద్రవ్యాన్ని ప్రవేశ పెడుతున్నట్టు చెప్పింది. వారికి అనేక విధాల కానుకలతో ప్రలోభ పెట్టింది. ఆ తరువాత వైద్యులు ఈ కొత్త ఔషధాన్ని రోగులకు సూచించడం ప్రతి ఏటా భారీగా పెరిగింది. ఈ ఔష ధ సంస్థ వ్యాపారం విజయవంతం అయ్యే కొద్దీ అమెరికా సమాజం విషాదంలో కూరుకుపోయిం ది. ఔషధాల రూపంలో వచ్చిన పడిన ఈ మాదక ద్రవ్యాలు చట్టవిరుద్ధమైనవి కాకపోవడంతో అరికట్టడం కష్టమైపోయింది. మొదట క్యాన్సర్ రోగుల కు బాధా నివారణిగా మొదలు పెట్టి ఇప్పుడు దగ్గు మొదలుకొని అనేక రోగాలకు వీటిని వైద్యు లు సూచిస్తున్నారు. ఈ ఔషధాలు తుపాకుల కన్నా ఎక్కువ ప్రమాదంగా తయారయ్యాయి అనే వాదన కూడా ఉన్నది. అమెరికాలోనే కాదు వర్ధమాన సమాజాలలో కూడా మాదక ద్రవ్యాల వాడకం ఇప్పటికే పెద్ద సమస్యగా ముందుకు వచ్చింది. ఈ జాడ్యం పెచ్చుమీరక ముందే మరింత అప్రమత్తంగా వ్యవహరించడం అవసరం. మన దేశంలో మాదక ద్రవ్యాల వాడకం ఎంతగా పెరిగిపోయిందో గతేడాది కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో వెల్లడించిన వివరాలను బట్టి తెలుస్తున్నది. మాదక ద్రవ్యాల వాడకం మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్, తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో విపరీత స్థాయికి చేరుకున్నది. మాదక ద్రవ్యాలు లేదా మద్యపానం వల్ల రోజుకు పది మంది ఆత్మహత్య చేసుకుంటున్నారు. ఇక పంజాబ్ సమస్య ప్రత్యేకంగా చెప్పుకోవలసిందే.

పార్లమెంట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలి

అచ్యుతాపురం: ఈ నెల 9,10,11 తేదీలలో డిల్లీలో పార్లిమెంట్ వద్ద కార్మికుల సమస్యలను పరిష్కరించాలనే దర్నాను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రొంగలిరాము పిలుపునిచ్చారు. బుదవారం సెజ్‌లో గల పరిశ్రమల వద్ద కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పేద ప్రజలు, కార్మికులపై ప్రభుత్వం పెద్ద ఎత్తున దాడి, దోపిడీకి పూనుకుంటుందని కార్మికుల వేతనాల పరిష్కారానికై జరిగే దర్నాను జయప్రదం చేయాలన్నారు. అదిక ధరలు అరిక ట్టాలని ప్రజా పంపిణీ వ్యవస్థను సార్వత్రికం చేయాలన్నారు. కార్మిక చట్టాలకు కార్మిక వ్యతిరేక సవర్ణలు చేయరాదన్నారు. అలాగే ప్రభుత్వ రంగ సంస్థలను ప్రజా ఉపయోగ సర్వీస్‌లను ప్రైవేటీకరణ చేయరాదన్నారు. బలవంతపు భూసేకరణ చేయరాదని, 2003 భూసేకరణ చట్టం సమర్ధవంతంగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాసిత నాయకులు బుద్దా రంగారావు, రాజు, రాము, గణేష్, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

కైలాస వాటిక ప్రారంభం

అమ్మనాన్నల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసి బుధవారం వ్యాపారవేత్త, సంతకవిటి తెదేపా నాయకులు సమతల సోంబాబు ప్రారంభించారు. విశ్రాంత వ్యవసాయాధికారి వెంకటరమణ, మణి, మాజీ ఎంపీటీసీ పలు సామాజిక కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని పొనుగారివలస గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా 110 మంది వృద్ధులు, పేదలకు ఎస్.వి.రమణ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోరండ, జగన్ తదితరులు పాల్గొన్నారు.

రాజాం : రాజాం నగర పంచాయితీ పరిధిలో పొనుగారివలస గ్రామంలో కైలాస వాటిక లేని లోటు గ్రామానికి చెందిన రిటైర్డ్ ఎడి వెంకట రమణ, మాజీ ఎంపీటీసీ భవానీ దంపతులకు వదిలి వేసింది. దీంతో సొంత నిధులు రూ.2లక్షలతో అన్ని సౌకర్యా లతో కూడిన కైలాసవాటికను నిర్మించారు. శానపు వెంకట రమణ, తల్లిదండ్రులు కీ॥ శానపు సూరపునాయుడు,

కార్మికులను ఇబ్బందులకు గురిచేయొద్దు

డీజిక్ సమస్య వివరిస్తున్న నాయకులు, కార్మికులు.

పార్వతీపురం: బయోమెట్రిక్ అమలు చేయడం వల్ల మున్సిపల్ కాంట్రాక్టు, పర్మినెంట్ పారివుధ్య కార్మికులు ఇబ్బందులకు గురవు తారని, వెంటనే ఈ విధానాన్ని నిలుపుదల చేయాలని సిఐటియు డివిజన్ కార్యదర్శి గొర్లి వెంకట రమణ అన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సి పల్ కాంట్రాక్టు పారిశుధ్య కార్మికు లతో కలిసి మేనేజర్ కె.అప్పల రాజుకు సమస్య వివరిం చారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులకు సంబంధించిన జీతాలు వచ్చినప్పటికీ అవి ఖాతాల్లో జమచేయకుండా ఫోన్ నంబర్, ఫొటో, ఆధార్‌పత్రాలు అడుగుతున్నారని, ఇవి ఎందుకో కూడా తెలియ జేయకపోవడం సరికాదన్నారు. కార్మికులతో ఇఎస్ఐ కట్టించుకున్నారని, దీనివల్ల ఉపయోగం లేదన్నారు. ప్రతినెలా 5వ తేదీలోపు జీతాలు చెల్లించాల్సి ఉండగా, 15వ తేదీ దాటినా జీతాలు చెల్లించడంలేదన్నారు. 151జీఓ ప్రకారం 2016 ఆగస్టు నెల నుంచి అవుట్‌సోర్సింగ్ కార్మికుల జీతాలు పెరిగాయని, ఈ విధానం ఒక్క పార్వతీపురం తప్ప అన్ని మున్సిపాల్టీల్లోనూ అమలు చేస్తు న్నారన్నారు. ఇదిలాఉండగా జీతాలు చెల్లిస్తున్నప్పటికీ ఎరియర్స్‌పాటుగా చెల్లించడంలేదన్నారు. దీనివల్ల కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇప్పటి కైనా స్పందించి బయోమెట్రిక్ విధానం ఆపాలని, జీతాలు సకాలంలో చెల్లించాలని, లేనియెడల సమ్మెచేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.గాంధి, వరదరాజు, ఎన్.శివ, బాలబాబూరావు, ఎన్.శంకర్, సత్యనారాయణ, తది తరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ ఢీకొని వ్యక్తికి గాయాలు

పార్వతీపురం: మోటారు సైకిల్‌ను ట్రాక్టర్ ఢీకొని వ్యక్తికి గాయాలైన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. స్థానిక ఏరియా ఆసుపత్రి అవుట్‌పోస్టు పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పార్వతీపురం మండలం బాలగుడబ గ్రామానికి చెందిన తోట గణపతి తన గ్రామం నుంచి పార్వతీపురం మోటారుబైక్‌పై వస్తుండగా ఎదురుగా వెళ్తున్న ట్రాక్టర్ బాలగుడబ గ్రామ శివారున ఢీకొంది. ఈ ప్రమాదంలో గణపతి రెండు కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. ఏరియా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందించారు.

సమయం

'జిజ్ఞాశ'

అమ్మాయిలు - అమ్మాయిలు
అమలాపురం అమ్మాయిలు
అదిరిపోయి ఉన్నారు
అమృత బండాగారాలు నెలకొల్పి ఉన్నారు.
స్వీట్‌స్టాల్ మొదలుకొని
కొబ్బరిబోండాలు అమ్మే వరకు
మీరే అగుపిస్తున్నారు.
రక,రకాల స్వీట్స్ ముందుంచి
నోరూరిస్తున్నారు.
పెద్దాపురం రేట్లు కంటే
అధిక రేట్లు చెప్పుచున్నారు... ॥అ॥
పెద్ద సైజ్ కొబ్బరిబోండాలు కొట్టమంటే;
చిన్న సైజ్ కొబ్బరి బోండాలు కొట్టిస్తున్నారు
ఎం ఇలా చేసావంటే;
చిన్నసైజ్ దానిలో ఎక్కువ నీల్లుంటాయి.
పెద్దసైజ్ దానిలో ఎక్కువ గుజురుంటాది
లేతనీళ్లున్న కాయ కావాలా!
ముదర గుజ్జున్న కాయ కావాలా!
నీల్లు నమిలినట్లు చేస్తుంటారు.. ॥అమ్మాయి॥
పెట్రోల్ మీద అగ్గిపుల్ల గీస్తే;
భగ్గుమన్నటుంటాయి- వీరి బుగ్గలు
వీరి మాటలు
నడిసిరిలో పెట్రోల్ గని ఉన్నట్లుంది
వీరి పోగరు- వీరి వగరు
అరగదూ-తరగదూ వీరి సొగస్సు
ఆ, పెట్రోలు బావుల్లా... ॥అమ్మాయి॥
ఆకలాకలి ఉన్నదంటే;
మా అక్క హోటల్ ఉన్నది
పాలన్నం కావాలా!
సగ్గుబియ్యం అన్నం కావాలా!
వరి కూడన్నం కావాలా!
కొబ్బరి పాలన్నం కావాలా!
దేని రేట్ దానిదే!
పెద్దాపురం రేటు కంటే అధిక రేటు ఉంటది అన్నది... ॥అమ్మాయి॥

...కవితా రచన
యల్.సిద్ధూ
సెల్ నెం: 7702977293

పంచాంగం

మాసం : కార్తీక, తిథి : త్రయోదశి మ.1.57; రేవతి తె.4.58; సా.వ.5.08ల 6.43.

గురువారం 02-11-2017

మేషం : భార్య, భర్తల మధ్య మనస్పర్ధలు సమసిపోతాయి. వైద్య రంగాల్లోనివారికి శస్త్రచికిత్సల సమయంలో ఏకాగ్రత అవసరం. స్త్రీలకు పనివారలతో సమస్యలు తలెత్తినా నెమ్మదిగా సమసిపోతాయి. **వృషభం** : ఉద్యోగస్తులు, రాజకీయ నాయకులు సభలు, సమావేశాలలో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకటు కుంటారు. కానివేళలో ఇతరుల రాక ఇబ్బంది కలిగిస్తుంది. **మిథునం** : ఉపాధ్యా యులకు విద్యార్థుల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది జాగ్రత్త వహించండి. స్త్రీలకు అయిన వారి రాక సంతోషం కలిగిస్తుంది. సిమెంటు, కలప, ఐరన్, ఇటుక, ఇసుక వ్యాపారులకు కలిసిరాగలదు. మానసిక ఆందోళనవల్ల పెద్దల ఆరోగ్యం విషయంలో సంతృప్తి కానరాదు. విద్యార్థినులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం క్షేమదాయకం. **కర్కాటకం** : ఆకస్మిక ప్రయాణాలు వాయిదా పడ తాయి. నిరుద్యోగులు ఒక ప్రకటన పట్ల ఆకర్షితులవుతారు. **సింహం** : స్త్రీలతో సంభాషించేటపుడు సంయ మనం పాటిం చండి. ప్రయాణాల్లో అధిక శ్రమ ఎదుర్కొనక తప్పదు. ప్లీడర్లకు, ప్లీడర్ గుమస్తా లకు వృత్తిపరమైన చికాకులు తప్పవు. పోస్టల్, ఎల్.ఐ.సి, ఏజెంట్లకు పురోభివృద్ధి. కట్టడాల అక్రమాల నిర్మాణంలో సమస్యలను ఎదుర్కొంటారు. నోరు అదుపులో ఉంచుకోవడం శ్రేయస్కరం. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తిగా సాగుతాయి. **కన్య** : స్త్రీలతో సంభాషించేటపుడు సంయమనం పాటించండి. వ్యవసాయ, తోటల రంగాల వారికి నూతన ఆలోచనలు స్ఫురిస్తాయి. ఖర్చులు అధికమవుతాయి. **తుల** : స్త్రీలతో కలహాములు, అన్ని కార్యముల యందు విఘ్నములు ఎదుర్కొంటారు. కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటి పైనే శ్రద్ధ వహించండి. పత్రికా సిబ్బందికి వార్తల ప్రచురణలో పునరాలోచన మంచిది. ఏ వ్యక్తితీ అతి చనువు ఇవ్వటం మంచిది కాదు. రుణాలు, పెట్టుబడుల కోసం ప్రయత్నిస్తారు. **వృశ్చికం** : కుటుంబ అవసరాలకు, మీ సంతానం కోసం ఫీజులు, బిల్లులవు చెల్లిస్తారు. వృత్తుల్లో వారికి గుర్తింపు లభిస్తుంది. ముక్కుసూటిగా పోయే మీ తీరు ఇబ్బందులకు దారితీస్తుంది. ప్రింటింగ్, స్టేషనరీ రంగంలోని వారికి పనివారలతో చికాకులను ఎదుర్కుంటారు. **ధనుస్సు** : ఉద్యోగస్తులకు అధికారుల తీరు నిరుత్సాహం కలిగిస్తుంది. **మకరం** : ఉపాధ్యాయులకు నూతన వాతావరణం, పరిస్థితులు ఆందోళన కలిగిస్తాయి. సంఘంలో పలుకుబడి గల వ్యక్తుల సహకారంతో మీ పనులు సాను కూలమవుతాయి. **కుంభం** : గృహంలో నూతన వస్తువులను అమర్చుకో గలుగుతారు. **మీనం** : ప్రింటింగ్ రంగాల వారికి బకా యిల వసూళ్ళలో శ్రమా ధిక్యత, ప్రయాసలు తప్పవు. బంధువు లకు పెద్దమొత్తంలో ధనసహాయం చేయునపుడు పునరాలోచన అవసరం. దైవ కార్యక్రమాల్లో పాల్గొంటారు.

సత్య సాయి 'జీవిత సత్యాలు'

సంకీర్తన

రాగద్వేషాలే రాహుకేతువులు.
శీలం లేని మనిషి చిల్లుల కుండ వంటివారు.
సేవ ప్రేమ యొక్క మనోహర పుష్పం.
హరికి దాసులు కండి.. సిరికి కాదు..
జీవితం జీతం కోసం కాదు.. జీవించడానికే..
శాంతి, ప్రేమలతో నీలోని రక్తనాళములను నింపుము.
గురువులు చిత్తాపహరులు కావాలి. విత్తాపహరులు కారాదు.
ఆపేక్ష బంధ కారణం. ఉపేక్ష మోక్ష కారణం.
మానసిక దౌర్బల్యమున్న వారు అన్నింటియందు అపజయమును పొందుతారు.
నీవు మనస్సును దైవము వైపు మరల్చినచో బంధ విమోచన కలుగుతుంది. ప్రకృతి వైపు మరల్చితే బంధం ఏర్పడుతుంది.
కర్తవ్య కర్మలను సరిగా నిర్వర్తించుటే తపస్సు.
మానవత్వంలో దివ్యతత్వమును ప్రకటింప చేయుటయే విద్య యొక్క ప్రధాన లక్ష్యం.
కోరికలు తరిగితే ఇచ్ఛాశక్తి పెరుగుతుంది.
నీలోని దుర్భావములను దూరము చేసుకోకుండా ఎన్ని సాధనలు చేసినప్పటికీ ప్రయోజనము లేదు.
పారాయణ కంటే ఆచరణ ముఖ్యం.
సేవలో పాల్గొనడం ద్వారా అహంకారము నిర్మూలించబడుతుంది.

॥ ఆరోగ్యం గురించి ॥

దేహము, ఆత్మయొక్క నివాస స్థానము. కాబట్టి ఆ దేవాలయమును తగిన భద్రత, పోషణలతో చూచుకొనవలెను. "దేహో దేవాలయః ప్రోక్తః జీవో దేవ సన్నాతనః"
మంచి పనులు చేయటానికీ, మోక్షాన్ని పొందటానికీ ఈ దేహం ఉపయోగిస్తుంది. ("దేహ శక్తి లేని దీనునుకి ఏ విధంగా దైవ చింతన అబ్బుతుంది?" - వేమన).
ఆకలి అనే రోగమునకు అన్నమే ఔషధము.
దేహాన్ని తుచ్ఛమైనదిగా భావించకండి. దానిని అతిగా లాలించడమూ తప్పే.
'రాగము, ద్వేషము' అను విషయములు నీలో ఉన్నంత కాలమూ నీవు ఆరోగ్యవంతుడవు కాజాలవు.
నీకు కోపము, ద్వేషము కలిగినప్పుడు శరీరములో చిత్రమైన మార్పులు వస్తాయి. రెండు బ్యాటరీల మీద మూడు నెలలు ఒక బల్బును వెలిగించిన ఎంత శక్తి అవుతుందో, ఒక నిముషం కోపము వచ్చినా అంత వృథా అవుతుంది.
సర్వ రోగాలకూ మనస్సే పుట్టినిల్లు నెమ్మదిగా ప్రశాంతంగా ఉండాలంటే ధ్యానం, జపం, భజన చేయాలి.
అతిగా తింటే తమో గుణం, తక్కువగా తింటే నీరసం, నరముల బలహీనత, జ్ఞాపక శక్తి తగ్గుట సంభవించును.
శాఖాహారం మంచిది. ఇది ఆరోగ్యానికి, ఆధ్యాత్మిక సాధనకు తోడ్పడుతుంది.
జీవించుటకై భుజింపుము. భుజించుటకై జీవించకు.
దైవ భావముతో శయ్య నుండి మేల్కొనుము.
సదాచారము, సజ్జనసాంగత్యము లేనిదే ఆరోగ్యము సిద్ధించిననూ నిలువదు.
ఈనాటి మానవుల రోగాలకు మానసిక విశ్రాంతి లేకపోవటమే మూలకారణం.



ఆహారమనగా మనము నోటితో స్వీకరించునది మాత్రమే గాక ఇతర ఇంద్రియములతో అనగా కన్ను, ముక్కు, చెవి.. వీటితో స్వీకరించునవి కూడా విశిష్టముగా ఉండవలెను. అదే సాత్వికాహారమని బాబా వారు చెప్పిరి.

ఆరోగ్యానికి శరీర శుద్ధి అవసరము. ఆనందానికి ఆత్మశుద్ధి ప్రధానము.

॥ దైవ సాన్నిధ్యానికి పది సూత్రాలు ॥

"జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపీ గరీయసి" జన్మభూమి కన్న తల్లి వంటిది. ప్రతీ మానవుడు దేశాభిమానము కలిగి వుండాలి.
ఏ మతాన్ని ద్వేషించక సర్వ మతాలను గౌరవించాలి. *సశేషం..*



బాబ్జి

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

ఏజెన్సీలో గంజాయి సాగు నిర్మూలనకు ప్రత్యేక డ్రైవ్

ఎక్సైజ్‌శాఖ ఇప్యూటీ కమిషనర్ సిహెచ్.గోపాలకృష్ణ

మాట్లాడుతున్న ఎక్సైజ్‌శాఖ డిప్యూటీ కమిషనర్ సిహెచ్.గోపాలకృష్ణ

నర్సీపట్నం : విశాఖ ఏజెన్సీలో గంజాయి సాగు నిర్మూళనకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని ఎక్సైజ్‌శాఖ డిప్యూటీ కమిషనర్ సిహెచ్.గోపాలకృష్ణ అన్నారు. బుధవారం ఆయన నర్సీపట్నం ఎక్సైజ్ కార్యాలయంకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన విలేకరు లతో మాట్లాడుతూ గంజాయి ప్రభావిత ప్రాంతాల్లో కమిషనర్ ఆదేశాల మేరకు గంజాయి రవాణా పూర్తిస్థాయిలో నిర్మూలిం చడానికి తాము వచ్చామన్నారు. ఈ యాక్షన్ ప్లాన్ దాదాపు మూడు సంవత్సరాల పాటు కొనసాగుతుందన్నారు.

మూడేళ్ల పాటు స్పెషల్ టీమ్ వేసి గంజాయి సాగు నిర్మూలనంకు చర్యలు చేపడతామన్నారు. గంజాయి రవాణాపై ప్రత్యేక దృష్టిసారించినట్లు తెలిపారు. ముఖ్యంగా గంజాయి సాగును అంతమొందిస్తే రవాణా కూడా తగ్గుముఖం పడుతుందన్నారు. అలాగే నాటుసారా నిర్మూలనకు నవోదయం పేరుతో కార్యక్రమం నిర్మూలించి వివిధ ప్రాంతాల్లో ఈ సారాను నిర్మూలిస్తామన్నారు. ఆయనతో వెంట అనకాపల్లి ఎక్సైజ్ సూపరిండెంటెంట్ సిహెచ్.నాగేశ్వరరావు, నర్సీపట్నం సిఐ జివిడి.రాజు ఉన్నారు.

ఆశాజనకంగా తాండవ నీటిమట్టం

నాతవరం : తాండవ జలాశయ నీటిమట్టం ఆశాజనకంగా ఉంది. ఈ ఏడాది ఖరీప్‌కు నీరు విడుదల చేసిన ఆగస్టు 16నాటికి కేవలం 364 అడుగులు మాత్రమే ఉండేది. అప్పటి పరిస్థితిని బట్టి ఖరీప్‌కు 45 రోజులు మాత్రమే నీరు అందే అవకాశం ఉందని అధికారులు, రైతులు భావించారు. వరుణుడు కరుణించడంతో నీటిమట్టం గణనీయంగా పెరిగింది. మంగళవారం సాయంత్రానికి 373 అడుగులకు చేరింది. ప్రస్తుతం కుడి కాలువకు 190 క్యూసెక్కులు, ఎడమ కాలువకు 430 క్యూసెక్కులు, పాయక రావుపేట భూములకు గాను తాండవ నదిలోకి 36 క్యూసెక్కులు విడుదల చేస్తున్నామని డిఈ రాజేంద్రకుమార్ తెలిపారు. ఖరీప్‌కు ఇప్పటి వరకు 75 రోజుల పాటు నీరు విడుదల చేశామని, మరో 45 రోజులు విడుదల చేస్తే సరిపోతుందని డిఈ పేర్కొన్నారు.

రైతన్నలను పొలం పిలుస్తోంది

వేపాడ: బుధవారం వీలుపర్తి, వెల్దాం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వరిలో వచ్చే సుడిదోమ, మెడ విరుపు తెగులుకు రైతులు తీసుకోవలసిన చర్యలు గురించి వివరించటం జరిగింది. రైతులకు వాల్‌పోస్టర్లు, పాంపలేట్స్ ద్వారా కూడా వాటిపై అవగాహన కల్పించటం జరిగింది. ఇందులో భాగంగా మండల వ్యవసాయ అధికారి లీలావాణి ఎంపిఇఒ శివ, మౌనిక, సర్పంచ్ రైతలు పాల్గొనడం జరిగింది.

ప్రకృతి వ్యవసాయ గ్రామం
వీలుపర్తిలో కషాయంలు గురించి రైతులు

వేపాడ: వీలుపర్తి క్లష్టర్ ప్రస్తుతం వరిలో దోమను నివారించడానికి తూటికాడ కషాయం స్ప్రే చేయాలని చేపట్టడం జరిగింది. 5 నుంచి 10కెజీల తూటికాడ(నేపాలం) ఆకులను 15 లీటర్ల నీళ్ళు గాని ఆవుమూత్రం గాని తీసుకొని ఉడికించాలి వచ్చి కషాయాన్ని చల్లార్చి ఒక ట్యాంకు వాటరకు 1లీటరు తూటి కషాయం వేసి స్ప్రే చేయాలి.

విద్యాశాఖ కమిషనర్ సంధ్యారాణి పర్యటన

పాఠశాలను తనిఖీ చేస్తున్న విద్యాశాఖ కమిషనర్ సంధ్యారాణి

నర్సీపట్నం : నర్సీపట్నం మండలం వేములపూడి గ్రామంలో ఉన్న కస్తూర్భా గాంధీ విద్యాలయంను విద్యాశాఖ కమిషనర్ సంధ్యారాణి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థినులతో మమేకమై విద్యా ప్రగతిపై ప్రశ్నలు వేసి, వారి ప్రతిస్పందన సంతృప్తి వ్యక్తం చేశారు. డిజిటల్ బోధనా తరగతులు ఏ విధంగా జరుగుతున్నాయో పిల్లలను అడిగి తెలుసుకున్నారు. బయోమెట్రిక్ పనితీరును గురించి అడిగితెలుసుకున్నారు. పాఠశాల పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. కేజిబివి సిబ్బంది పనితీరును అభినందించారు. అనంతరం కస్తూర్భాలో అధికారులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో డిఇఒ నాగమణి, డిప్యూటీ డిఇఒ రేణుక, ఎంఇఒ సాయిశైలజ, ఎఎంఒ మూర్తి, కేజిబివి స్పెషల్ ఆఫీసర్ కె.భవానీ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీలో అంగన్వాడీ వివరాల జాబితా

కొయ్యూరు : అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న పిల్లలు, యుక్త వయస్సు బాలికలు, బాలింతలు, గర్భిణుల వివరాలతో కూడిన జాబితాను ప్రతి నెలా పంచాయతీ మున్సిపల్ వార్డుల్లో ప్రదర్శించాలని ఈ మేరకు అంగన్వాడీ వర్కర్లకు ఆదేశాలు ఇచ్చామని స్త్రీశిశు సంక్షేమశాఖ పిడి ఎం.చిన్నమ్మయిదేవి తెలిపారు. ఆ జాబితాపై సర్పంచ్ లేదా కౌన్సిలర్ల సంతకం విధిగా ఉండాలన్నారు. అనంతరం ఆ జాబితాను సూపర్‌వైజర్ ద్వారా సిడిపిఒకు, అక్కడ నుంచి తనకు వస్తుందన్నారు.

వెలుగు ఆధ్వర్యంలో సమావేశం

దత్తిరాజేరు: దత్తిరాజేరు మండలంలో వెలుగు ఆధ్వర్యంలో రైతు ఉత్పత్తిదారుల సంఘ సమావేశం ఏర్పాటు చేయడమైనది. దీనికి డిఆర్‌డిఎ నుండి డిపిఎం మార్టిన్‌గారు, ఎపిఎం సత్యతవతి, దత్తిరాజేరు మండల వెలుగు ఎపిఎం అచ్యుతరావు హాజరైయ్యారు. రైతు సంఘాలు ఏర్పాటు, రైతులకు కావల్సిన ఆధునిక పరికరాలు, ఎరువులు, విత్తనాలు, నాణ్యమైన రేటుకు అందించటమే రైతు సంఘాలను ఏర్పాటు చేయడమైనది.

అదే విధంగా ఎస్‌హెచ్‌జి గ్రూప్స్ మాదిరిగానే రైతు సంఘాల కూడా పొదుపు చేసుకొని, రైతు సంఘాలలో చేరాటానికి ప్రవేశ రుసుము, సభ్యత్వ రుసుము రూ.110/- కట్టి రైతు సంఘాలలో చేరాలని సూచించారు. ఇప్పటి వరకు మండలంలో 1250 మంది కాగా మొత్తం 1620 మంది రైతులను రైతు గ్రూప్‌లో చేర్పిస్తామని ఎపిఎం అచ్యుతరావు తెలిపారు.

పాత నేరస్తుడి అరెస్టు

విజయనగరం: స్థానిక పట్టణంలోని ఒన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలకు పాల్పడ పాత నేరస్తుడిని పోలీసువారు అరెస్టు చేసి సుమారు 72,500/- విలువగల 7.1/4తులాలు బంగారు ఆభరణములు అయిన చోరిసొత్తును రికవరీ చేయడమైనది. దీనికి సంబంధించిన వివరములను సిసిఎస్ డిఎస్‌పి ఎ.ఎస్.చక్రవర్తి తెలియచేసినారు. విజయనగరం, నెల్లిమర్ల గ్రామంలోని అగురు వీధిలో నివాసం వుంటున్న ఒరిస్సా రాష్ట్రవాసి అయిన దుంప రమేష్ రెడ్డి పై దుట్ల గతంలో ఏప్రియల్ నెలలో విజయనగరం, మయూరి జంక్షన్ కూడలి నందు ఆటో కోలనీ, ఫేజ్-4 నందు ఒక ఇంటిలో ప్రవేశించి బీరువా పగులకొట్టి బంగారు ఆభరణములు దొంగతనం చేసినాడు. మరల గత ఆగష్టు నెలలో విజయనగరం మైయిన్ రోడ్డు నందు ఒక స్త్రీ యొక్క బంగారంతో వున్న ఒక హ్యాండ్ బ్యాగ్‌ను దొంగలించినాడు. విజయనగరం సిసిఎస్ సిబ్బంది, విజయనగరం ఒన్ టౌన్ సిఐగారి సూచనలతో విజయనగరం ఒన్‌టౌన్ ఎస్ఐ వారి సిబ్బంది సిసిఐ సబ్‌ఇన్‌స్పెక్టర్ సిబ్బంది కలిసి నేరస్తుడిని విజయనగరం గంటస్థంభం వద్ద అదుపులోనికి తీసుకొని అతని వద్ద నుండి సుమారు 72,500/- విలువగల 7.1/4 తులాల బంగారు ఆభరణములు స్వాధీనం చేసుకోవడమైనది. ఈ సందర్భంలో నేర పరిశోధనలో పాల్గొన్న సిబ్బందులకు సిసిఐ డిఎస్‌పి ఎఎస్.చక్రవర్తి అభినందనలు తెలియచేసినారు.

1814 మంది రైతులకు 3వ విడత రుణమాఫీ మంజూరు

రావికమతం : మండలంకు సంబంధించి 3వ విడత రుణమాఫీకి 1814 మందికి మంజూరు అయ్యాయని మండల వ్యవసాయాధికారిణి అరుణకుమారి తెలిపారు. ఈ మేరకు బుధవారం విలేకర్లతో మాట్లాడారు. ఇప్పటికే ప్రభుత్వం రెండు విడతలుగా రుణమాఫీ చేసిందన్నారు. తాజాగా మూడవ విడత రుణమాఫీ ప్రకటించిందన్నారు. మండలంలో 1814 మంది రైతులకు మంజూరైన రుణపత్రాలను ఆయా గ్రామాల్లో సభలు ఏర్పాటు చేసి అందిస్తున్నట్లు ఆమె తెలిపారు.

విజ్ఞాన యాత్రను సద్వినియోగం చేసుకోవాలి

గిరి విజ్ఞాన యాత్రను జెండా ఊపి ప్రారంభిస్తున్న ఏఎస్పీ

నర్సీపట్నం : గిరి విద్యార్థుల విజ్ఞాన యాత్ర సద్వినియోగం చేసుకోవాలని నర్సీపట్నం ఏఎస్పీ ఐశ్వర్యరస్తోగి అన్నారు. బుధవారం ఏఎస్పీ కార్యాలయంలో కొయ్యూరు సిఐ పివివి.ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ యాత్రను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ పోలీసుల ఆధ్వర్యంలో ఈ విజ్ఞాన యాత్ర ఏర్పాటు చేస్తున్నా మన్నారు. కాలుష్యరహిత ఫ్యాక్టరీ బ్రాండిక్స్‌లో పనులు ఎలా జరుగుతున్నాయి అనే దాన్ని పూర్తిగా అవగాహన కల్పించుకోకునే అవకాశం ఉందన్నారు. పిక్నిక్‌లా భావించి ఈ ఈ యాత్రను సద్వినియోగం చేసుకోవా లన్నారు. ఈ ఫ్యాక్టరీలో 16వేల మంది పని చేస్తున్నా రన్నారు. బాగా చదువుకొని ఇటువంటి ఫ్యాక్టరీలో మంచి భవిష్యత్ ఎంచు కోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ఉద్యోగం ఎలా చేయాలి, తమ బాధ్యత ఎలా నిర్వర్తించాలనే విషయాలను ఈ విజ్ఞానం ద్వారాతెలుసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు సిఐ ఉదయ్‌కుమార్, కేడిపేట ఎస్సై రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మా కొడుకు మృతికి కారకులేవరో తెలియపర్చండి

మెంటాడ: ఇటీవల ఆంధ్ర రిజర్వాయర్‌లో పడి ఆత్మహత్య చేసుకున్న గంద్రేటి శ్రీను మృతి చెందిన విషయం విధితమే. అయితే తనకుమారుడు ఆత్మహత్య చేసుకోవడానికి దోహదానికి కారకులేవరో, వారిపై చర్యలు తీసుకోలేదని, సంఘటన జరిగి 11 రోజులు కావస్తున్న ఏ ఒక్కరూ పట్టించుకోలేదని మృతుడి తల్లిదండ్రులు, అక్కచెల్లెలు గంద్రేటి కృష్ణ, కనకమహాలక్ష్మి, కొండమ్మ, గౌరి ఎమ్మెల్యే వద్ద మొరపెట్టుకున్నారు. బుధవారం సాలూరు ఎమ్మెల్యే పీడిక రాజన్న దొర మృతుల ఇంటికి వెళ్ళి వారి వారి తల్లిదండ్రులను ఓదార్చారు. గంద్రేటి శ్రీను చనిపోవడానికి గల కారణాలు తెలుసుకున్నారు. తన కొడుకు శ్రీనును దొంగతనం చేసాడని, దొంగిలించిన సొమ్ము ఇవ్వాలని లేనిపక్షంలో ప్రశ్నకి వెళ్లామని బెదిరించారని, శ్రీకాకుళంలో ప్రశ్నకు జన్నిరాజు, పడాల తిరుపతి వెళ్ళి కొడుకు శ్రీనుపై ప్రశ్నలో దొంగిలించినట్లు తేలిందని అనడంతో తల్లిదండ్రులకు తెలిస్తే ఏమి చేస్తారోనని భయపడి ఇళ్ళువదలి వెళ్ళిపోయాడు. ఇప్పుడే వస్తానని కాలేజీ నుంచి తెచ్చిన బ్యాగు గుమ్మంలో ఉంచి కనిపించకుండా పోయాడని, గ్రామంలోను, బంధువుల ఇండ్లలో వెదికామని మూడు రోజుల తరువాత రిజర్వాయర్‌లో శవమై కన్పించాడని ఎమ్మెల్యేకు ఆత్మరోధనతో తమగొడు వెలబుచ్చారు. శ్రీను విషయంలో న్యాయం చేయడానికి ఎస్సైతో మాట్లాడతానని, నిరుపేదలైన కుటుంబానికి సిఎం సహంగు నిదినుండి ఆర్థిక సహాయం కోసం కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. నిక్కల వలసలో అనారోగ్యంతో చనిపోయిన నరవ అబద్దం ద్వారా కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర సర్పంచ్ కుంచు తిరుపతి, మాజీ సర్పంచ్ శంకర్రావు, గ్రామ ప్రజలు పలువురు పాల్గొన్నారు.

రైల్వే అధికారుల స్పష్టమైన హామీతో

ఆందోళన విరమించిన సిపిఎం

కొత్తవలస: రైల్వే బ్రిడ్జి నిర్మాణంపై రైల్వే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కొత్తవలస రైల్వే స్టేషన్ మేనేజర్ కె.మహేష్‌కుమార్, జిపిఆర్ సిఐ సుమర్ సింగ్ లిఖిత పూర్వక బ్రిడ్జి నిర్మాణాలు మంజూరీ, టెండర్లు వేసిన రైల్వే పత్రాలు సిపిఎం నాయకులకు ఇచ్చారు. ఈ సందర్భంగా రైల్వేస్టేషన్ మేనేజర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ విశాఖ రైల్వే డివిజన్ పరిధిలో పెందుర్తి నుంచి భీమసింగ్-యాతపాలెం వరకు 5 రైల్వే అండర్ బ్రిడ్జ్‌లు మంజూరీ అయ్యాయని, ఇప్పటికీ టెండర్లు కూడా వేసారని తెలిపారు. బ్రిడ్జ్ పనులు త్వరలోనే చేపడతారని, లిఖిత పూర్వక పత్రం అందించారు. దీనిలో సిపిఎం పార్టీ చేపట్టిన ఆందోళన తాత్కాలికంగా నిలిపివేస్తున్నామని, త్వరలో ప్రారంభించని పక్షంలో మాపోరటాన్ని మరింత ఆందోళన చేస్తాని సిపిఎం నాయకులు తమ్మినేని సూర్యనారాయణ అన్నారు.

ఈ పోరాటంలో మొదటి నుంచి ముందుండి నడిపించిన కొత్తవలస డివిజన్ నాయకులు డేగల అప్పలరాజు, గాడి అప్పారావు, నమ్మి చినబాబు, మద్దిల రమణ, గంద్రెడ్డి సూర్యనారాయణ, ఈశ్వరరావు, ముఠా కార్మికులు, ఆటో కార్మికులు, సిఐటియు కార్మికులు ఎస్ఆర్ఐ నాయకులు గంద్రెడ్డి సన్యాసిపాత్రుడు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేసారు.

గ్రామాల్లో పొలం పిలుస్తుంది

మాట్లాడుతున్న వ్యవసాయాధికారి ఝాన్సీలక్ష్మి

నర్సీపట్నం : పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా కసిరెడ్డిపాలెం, అమలాపురం గ్రామాల్లో పొలాలను మండల వ్యవసాయాధికారి కె.ఝాన్సీలక్ష్మి సందర్శించారు. రైతులతో పొలంలోని తెగుళ్లను పరిశీలించారు. సుడిదోమ అధికంగా ఉందని, నివారణకు ఎసిఫెట్ బూనోఫ్రోఫెజన్ 300 మిల్లీ మీటర్ల మందును ఎకరాకు వాడాలన్నారు. బాటలు లూసి వరి దుబ్బుల మొదళ్లపై పడేట్లు మందు పిచికారీ చేయాలన్నారు. యూరియా వాడకం తగ్గించాలన్నారు.

10 వార్డుల్లో కోటి రూపాయల విలువ పనులు

యలమంచిలి రూరల్ : స్టేట్‌ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్ క్రింద 2017-18కి వచ్చిన నిధులు కోటి రూపాయలు 10 వార్డుల్లో చేయు పనులకు కౌన్సిల్ ఆమోదించిందని యల మంచిలి మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నామినేషన్ ప్రాతిపదికన అప్పగించిన సుమారు 28 లక్షల పనులు సదరు కాంట్రాక్టర్లు పూర్తి చేయనందున వాటిని రద్దు చేయుటకు, టెండర్ పద్ధతిన ఆన్‌లైన్‌లో పనులు పూర్తి చేయుటకు కౌన్సిల్ ఆమోదించిందని చెప్పారు.

పాసుపుస్తకములు పడిపోయినవి

నాకు రావులపాలెం మండలం, లక్ష్మీపోలవరం గ్రామంలో **సర్వే నెం.12-3, 27-6, 38, 129-8, 100-3, 75-1, 237-2 ల్లో యు 3-97 1/3** ట్లు వ్యవసాయం భూమి కలదు. సదరు భూమికి మంజూరు కాబడిన **197537** నెంబరు గల పట్టాదారు పాసుపుస్తకం, టైటిల్ డీడ్‌లు లక్ష్మీపోలవరం గ్రామంలో ఎక్కడో పడిపోయినవి. దొరికినవారు దయచేసి ఈ క్రింది అడ్రసుకు తెలియపరచగలరు. గమిడి

వెంకట్రావు,
s/o. నాగేంద్రుడు, డోరు నెం.2-77/1, లక్ష్మీపోలవరం, రావులపాలెం మండలం. సెల్ **నెం. 9951705405.**

Before the Honourable President & District consumer Forum-II at Visakhapatnam.
CC 214/2017

Between:
Y.Mohan Kumar ...Complainant
And
M/s Green Ways Indrastructure (P)Ltd; Visakhapatnam ...Opposite Party

Notice to the Opposite Party

To
M/s Green Ways Indrastructure(P)Ltd Repragented by its Chairman cum Managing Director Sanjay Kumar Sahu, alias Sanjay Kumar, S/o.Jagadish Ram Sahu, residing at Flat No.305, Mayuri Beach Apartment, Near Palm Beach Hotel, Visakhapatnam.

Please take notice that the above matter is stand posted to **03-11-2017** for your appearance and you should appear through your Advocate or in person on **03-11-2017 at about 10-30 AM** Before this Honourable Forum as otherwise the matter will be decide as per law.

Visakhapatnam. **CH.PAPA RAO MABL**
Dt: 01-11-2017 **Advocate for complainant**

IN THE HONOURABLE COURT OF THE VI ADDITIONAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM.
I.A.440/2017 IN O.S.989/2009

Between :
Smt.Kasturi Nookalakshmi (died) and 2 others ...Petitioner/D.Hrs
And:
Bollapragada Viswanatham ...Respondent/J.dr.
To:
Respondent/J.Dr.
Bollapragada Viswanatham, S/o.Late Krishnamurthy, Hindu, aged about 45 years, residing at flat no.304, 2nd floor, D.No.43-5-46/17, Aruna Apartments, Railway New Colony, Visakhapatnam-16.

Whereas the above petitioners/D.Hrs has filed the above petition/application for encashment of F.Dr. and other reliefs. Whereas, it is found to the satisfaction of Honourable Court that you have been evading the receipt of notice in the above proceedings, Hence, the Honourable Court was pleased to direct substituted service of notice to you by way of publication in this newspaper.

Take notice that in the above proceedings you are hereby directed to appear before the Honourable VI Additional Senior Civil Judge Court, Visakhapatnam on **22-11-2017 at 10.30 A.M** either in person or through an Advocate, failing which the hearing will take place in your absence.

(By order of the Hon'ble Court)

V.SATISH
Advocate
D.No.4-57-2/1, LIG-55, Lawsons bay colony, Visakhapatnam-17.
Ph : 98485 18385

BEFORE THE HONOURABLE VII ADDITIONAL DISTRICT COURT AT VISAKHAPATNAM.
I.A.2052/2016 IN O.S.626/2016
AND
O.S.626/2016

Between:
Kona Prabhakar Rao ...Plaintiff
And
Bora Durga Reddy & 3 others ...Defendants
To: 2nd defendant
The Additional Director General of Police, CID and competent authority, besides DGP office, Lakidi ka Pul Road, Lakidi ka Pul, Hyderabad.
3rd defendant
The Government of Andhra Pradesh, Represented by District Collector, Collectorate, Maharani Peta, Visakhapatnam.
4th defendant
VR Chits & Investments Pvt Ltd, represented by Vommi Krishna Rao, S/o.Late Ram Murthy, Hindu, Aged about 65 years, residing at D.No.56-1-69, Kancharapalem, Visakhapatnam-8.

Whereas the above plaintiff has filed the above suit seeking declaration and other reliefs. Whereas, it is found to the satisfaction of Honourable Court that you have been evading consistently, the receipt of notice/summons in the above proceedings. Hence, the Honourable Court was pleased to direct substituted service of notice/summons to you by way of publication in this newspaper.

Take notice that in the above proceedings you are hereby directed to appear before the Honourable VII Additional District Judge Court, Visakhapatnam on **21-11-2017 at 10.30 A.M** either in person or through an Advocate, failing which the hearing will take place in your absence.

(By order of the Hon'ble Court)

V.SATISH
Advocate
D.No.4-57-2/1, LIG-55, Lawsons bay colony, Visakhapatnam-17.
Ph : 98485 18385

ఘనంగా పుదుచ్చేరి విమోచన దినోత్సవం

యానాం : పుదుచ్చేరి విమోచన దినోత్సవాన్ని యానాంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం ఉదయం స్థానిక జిఎంసి బాలయోగి క్రీడా మోదానంలో నిర్వహించిన పుదుచ్చేరి విమోచన దినోత్సవం కార్యక్రమంలో పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా పోలీసులు, హొంగార్డులు, ఎన్‌సిసి, ఎన్‌ఎస్-ఎస్, వివిధ పాఠశాల ల విద్యార్థులు ఇచ్చిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు దేశభక్తి గేయాలు, నృత్యప్రదర్శనలు ఆహుతులను అలరించాయి.

ప్రతిభ కనబరిచిన కళాకారులకు పరిపాలనాధికారి దవులూరి సుభ్రమణ్యే శ్వరరావు బహుమతులు ప్రదానం చేశారు. పుదుచ్చేరి విమోచన సందర్భంగా వివిధ శాఖల కార్యాలయాలకు విద్యుత్ అలంకరణ లతో ముస్తాబుచేశారు. జాతీయ నాయకుల విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో ఎస్‌పి నితిన్ గోహల్, మున్సిపల్ కమీషనర్ జి. గౌరీ సరోజిని, విద్యాశాఖ అధి కారి కాలేశాయినాద్ వివిధశాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

డా. మానికిరెడ్డికి ప్రైడ్ ఇండియా ఎక్స్‌లెన్సీ అవార్డు

కాకినాడ : ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం, పురస్కరించుకుని ఆంధ్రా యూనివర్శిటీ విశాఖపట్నంలో టిఎల్ఎన్ సభలో జరిగిన అవార్డు ప్రధానోత్సవంలో ప్రముఖ సామాజికవేత్త, విశిష్ట సేవా పురస్కార గ్రహీత డా. మానికిరెడ్డి సత్యనారాయణకు ప్రైడ్ ఇండియా ఎక్స్‌లేన్సీ అవార్డును ప్రధానం చేసారు. ఆంధ్రప్రదేశ్ క్రియేటివిటీ అండ్ కల్చరల్ కమిషన్, ఫిలాంత్రోఫిక్ సొసైటీ సంయుక్తంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీ కంభంపాటి హరిబాబు విచ్చేసి మాట్లాడుతూ మానికిరెడ్డి చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి ఈ అవార్డును అందజేయడం జరిగిందన్నారు. అనంతరం ఏయూ రిజిస్ట్రార్ ప్రొ. వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ మానికిరెడ్డి సత్యనారాయణ గత 2 సంవత్సరాలుగా ఆంధ్రా యూనివర్శిటీ, జాతీయ సేవా పథకం సలహా మండలి సభ్యునిగా కొనసాగుతూ విశాఖ, విజయనగరం జిల్లాలలో గల పలు డిగ్రీ కళాశాలల ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. ఆయన చేసిన అనేక సేవా కార్యక్రమాలను గుర్తించి అత్యంత గౌరవప్రదమైన ఈ అవార్డును ప్రధానం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కింగ్‌జార్జ్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. జి.అర్జున, కింగ్‌జార్జ్ మెడికల్ ఆఫీసర్ డా. సిహెచ్ సాధన, తుమ్మిడి రామ్‌కుమార్, ప్రొ. డా. నరసింహారావు, రంగరాయ వైద్యకళాశాల వైస్ ప్రిన్సిపల్ డా. కృష్ణబాబు, ఫిలాంత్రోఫిక్ సొసైటీ అధ్యక్షుడు డా. రాజయోన, డా. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నర్సిపూడి బ్యాంకు ద్వారా బీసీ రుణాలు పంపిణీ

ఆలమూరు : మండల పరిదిలోగల నర్సిపూడి చైతన్య గోదావరి బ్యాంకు ద్వారా బిసి కార్పొరేషన్ ద్వారా మంజూరైన 22.మందికి కిగాను 16 మందికి బుధవారం ఇఓపి. ఆర్డి.పి. బొజ్జిరాజు. రుణాలు పంపిణీ చేసారు. మిగిలిన 6 గురుకి పాడి గేదలను కోనిఇస్తామని తెలిపారు. ఈసందర్భంగా. బ్యాంకు శాఖ మేనేజర్. చంద్రశేఖర్ రెడ్డి తెలిపిన వివారాలు ప్రకారం ఇంకా కాపుకార్పొరేషన్ ద్వారా 40 మందికి యస్.సి కార్పొరేషన్. ద్వారా 8 మందికి మరియు మైనారిటీ కార్పొరేషన్ ద్వారా 8 మందికి ఆయాశాఖల ద్వారా సబ్సిడీ రాగానే వారికి కూడా రుణాలు ఇవ్వడం జరుగుతుంది అని మేనేజర్ తెలిపారు.

పొట్టి శీరాములు విగ్రహం అవిష్కరణ

బీమిలి : పొట్టి శీరాములు మునిసిపల్ హైస్కూల్ ల్లో పొట్టి శీరాములు జయంతి. పురస్కరించుకొని బుధవారం కొటా మల్లికార్జున రావు ఆర్థిక విరాళంతొ పాఠశాల ఆవరణలొ పొట్టి శీరాములు విగ్రహం అవిషరణ కొటా మల్లికార్జున రావు దంపతులు హెచ్. ఎమ్. సిహెచ్ సింహచలం. చేతులు మీదగా జరిగింది దీనికి బీమిలి టౌన్ టి డి పి అదక్షులు గంటా నూకరాజు, వాకర్స్ మెంబర్లు, పాఠశాల టీచర్లు డకన్ శీను, డి వెంకటేష్ తదితరులు హజరు అయ్యారు.

కాంట్రాక్టర్లపై కేసు కొట్టివేసిన హైకోర్టు

యానాం : ప్రజాపనుల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా పనిచేసిన టి. సెల్వరాజ్ కాంట్రాక్టు లకు చేసిన లబ్ధికిగాను కుటుంబ సభ్యులు తన భార్యాపేరిట లంచాలు తీసుకున్నారంటూ 2001 లో నమోదు అయిన కేసులో అభియోగాలు ఎదుర్కొన్న 5 కాంట్రాక్టర్లపై కేసును మద్రాసు హైకోర్టు కొట్టివేసింది సెల్వరాజు భారీగా అవినీతికి పాల్పడ్డాడని పుదుచ్చేరి విజలెన్స్ శాఖకు కొందరు కాట్రాక్టర్లు యానాం ప్రజా ప్రతినిధికి చేసిన ఫిర్యాదపై విచారణ చేశారు. 70కి పైగా కాంట్రాక్టర్లు నగదు ఇచ్చినట్లు గుర్తించారు. ఇఇ సెల్వరాజ్ పదవీవిరమణ తరువాత అనారోగ్యంతో మరణించారు. లంచం పుచ్చుకోవడం ఎంతనేరమో ఇవ్వడంకూడా అంతే నేరమని అఎభియోగాలు వాస్తవాలని నిర్ధారించుకున్న పుదుచ్చేరి జిల్లా జడ్జి 2014 జూలైలో కాంట్రాక్టర్లు వవి. సత్యనారాయణరాజు, ఎం. సత్యశాయి, ఎం రవికుమార్, జివివి సత్యనారాయణ, వి. భాస్కరరాజులపై 5 ఏళ్ళు జైలు రూ. 10 వేలు జరిమానా విధిస్తు తీర్పుని చ్చారు. దీనిపై కాంట్రాక్లర్లు మద్రాసుహైకోర్టులో మూడు కేసపులు దాఖలుచేసి వాదించారు. వాదోపవాదాల అనంతరం మంగళవారం కేసు విచారణకు రాగా సాక్షాధారలు లేవని న్యాయ మూర్తి జయచంద్రన్ కేసును కొట్టివేశారు. గతంలో సంచలనం కలిగించిన ఈ కేసును కొట్టివేయడంతో కాంట్రాక్టర్ల హర్షం వ్యక్తంచేశారు.

అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించిన ఎంపిడిఓ

రావులపాలెం : మండల పరిధి గోపాలపురం, ఈతకోట గ్రామాల్లో ప్రభుత్వ అంగన్ వాడీ భవనాలకు మంచినీటి ట్యాంకు, మరుగుదొడ్లు, వాష్ బేసిన్లు సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు ఎమ్‌పిడిఓ వై ఉమా మహేశ్వరరావు ఆ గ్రామా ల్లో సౌకర్యాలు కల్పించి, వాటిని పరిశీలించినట్లు బుధవారం ఆయన తెలి పారు. గోపాలపురంలో పంచాయితీ వద్ద పించన్లు పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం వివిద భ్యాంకుల్లో ఎస్‌సి., ఎస్.టి., బిసి., కాపు, మైనార్టి, క్రిష్టియన్ మైనార్టీ కార్పోరేషన్ ద్వారా ఎంపికైన అభ్యర్థులను పరిశీలించి గ్రౌండింగ్ త్వరితగతిన పూర్తిచేయాలని ఆయా బ్యాంకు మేనేజర్లకు తెలిపారు.

ప్రారంభమైన పుదుచ్చేరి ఉత్సవాలు

యానాం : ప్రతీయేటా యానాంలో వైభవంగా నిర్వహిస్తున్న పుదుచ్చేరి ఉత్సవాలను పరిపాలనాధికారి దవులూరి సుభ్రమణ్యే శ్వరరావు ప్రారంభించారు. బుధవారం సాయంత్రం స్థానిక కొత్త బస్టాండులో మున్సిపల్ ఓపెన్ ఆడిటోరియంలో వివిధ రాష్ట్రాల కళాకారులు వారియొక్క సంప్రదాయ నృత్య ప్రదర్శనలను ప్రదర్శించారు. ఆంధ్రప్రదేశ్, మణిపూర్, ఉత్తరప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్ కళాకారులు ప్రదర్శించిన నృత్యప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ జి గౌరీ సరోజిని, ఎస్‌పి నితిన్ గోహల్, విద్యాశాఖ అధికారి కాలే సాయినాద్, కళలు మరియు సాంస్కృతిక శాఖ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

అగ్రహారంలో కార్తిక అన్న సమరాధన

యానాం : కార్తిక పర్వదినాన్ని పురస్కరించుకుని అగ్రహారం దానమ్మ దేవాలయం వద్ద కార్తిక అన్న సమారాదన కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం మధ్యాహ్నం కార్తిక సమారాదన కమిటీ సభ్యులు భారీ ఎత్తున నిర్వహించిన ఈ కార్యక్రమానికి యానాం పరిసరప్రాంతాల నుండి వేలాదిమంది తరలివచ్చి పాల్గొన్నారు. ప్రతియేటా అనవాయితీగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసిన భక్తులకు, ప్రజలకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

పెద్దాపురంలో భారీగా రోడ్డు విస్తరణ పనులు

పెద్దాపురం : పెద్దాపురం పట్టణం అభివృద్ధి పనుల నేపధ్యంలో సామర్లకోట నుండి పెద్దాపురం బైపాస్ రోడ్డు వరకు నాల్గు లైన్ల రోడ్డు విస్తరణపనులు వేగవంతంగా నిర్వహించడం జరగుచున్నది. రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ పనులలో మునిపల్, టెలిఫోన్, ఎలక్ట్రిసిటీ మొదలగు శాఖలలో ఈ విస్తరణ పనులలో నిమగ్నమై వారిశాఖల సంబంధించిన పనులకు ప్రజలకు ఆటంకం లేకుండా తక్షణచర్యలు ప్రారంభించారు. విస్తరణపనులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి అధికారులకు సమాచారం అందించ డం జరుగుచున్నట్లు అధికారులు తెలిపారు. ఈ విస్తరణతో పట్టణంలో పాండవుల మెట్ట సెంటరు, మునిసిపల్ సెంటరు, దర్గా సెంటరు, మరిడమ్మ అమ్మవారి గుడి సెంటర్ల విశాలమైన ప్రదేశాలుగా తయారు కావడంపట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ట్రాఫిక్‌తో తప్పని తిప్పలు

పెద్దాపురం : పెద్దాపురం మండలంలోని దివిలి గ్రామం అనేక గ్రామల ప్రజలకు కేంద్ర బిందువులాంటింది. ఈ దారి నుండి సామర్లకోట, ప్రతిపాడుకు నిత్యం అనేకమంది ప్రయాణిస్తుంటారు. దివిలిలో చంటిపిల్లల ఆసుపత్రి, ఒక కళాశాల, రోడ్డుకి ఇరువైపుల అనేక వ్యాపార సముదాయాలు ఉండటంతో రహదారి ఎల్లప్పుడు కిటకిటలాడుతు ఉండటంతో ట్రాఫిక్ తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. దీనికి తోడు రోడ్డు వెడల్పు లేకపోవడం, రహదారిలో గల వంతెన చిన్నదికావడంతో ప్రయాణీకులు అనేక అవస్థలు పడుతున్నారు. అధికారులు ఈ సమస్యలను పరిష్కరించి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చెయ్యాలని దివిలిప్రజలు కోరుతున్నారు.

డుంబ్రిగుడ మండలంలో ఇంటింటికీ తెలుగుదేశం

అనంతగిరి : తెలుగుదేశం చేపడుతున్న తెలుగుదేశం ఇంటింట కార్యక్రమంలో అందు రూ కలిసికట్టుగా విజయవంతం చేయాలని అనంతగిరి మండల పరిషత్ అధ్యక్షులు శ్రీమతి గుజ్జెల పైడీతల్లి పిలుపునిచ్చారు బుధవారం నాడు విలేకరులతో మాట్లాడుతూ అరకు లోయ నియోజకవర్గంలో గల డుంబ్రిగుడ మండలంలో ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమానిక రాష్ట్ర మంత్రులు నక్కా ఆనంద బాబు, చింతకాయల అయ్యన్నపాత్రుడు, గంటా శ్రీనివాసరావు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ లాలం భవాని స్థానిక శాసనసభ్యులు కిడారి సర్వేశ్వర రావు హాజరవుతారని కనుక మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమమునకు హాజరై ద్విగ్విజయం చేయాల ని పిలుపునిచ్చారు

మానసిక దివ్యాంగులకు మందులు అందుబాటులో ఉండాలి

తాళ్లరేవు : మానసి రుగ్మాతులతో బాధపడుతున్న దివ్యాంగుల ఆరోగ్యనికి సంబం ధించిన మందులను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లో అందుబాటులో ఉండేలా అధికార్లు చర్యలు తీసుకోవాలని మండల ఉషోదయ వికలాంగుల సమఖ్య డిమాండ్ చేసింది. తాళ్లరేవు మండల పరిషత్ ఆవరణలో సంఘం అధ్యక్షురాలు గుత్తుల సీతామహాలక్ష్మి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో వికలాంగులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించారు ఈ కార్యక్రమంల సంఘ కార్యదర్శి కావూరి శ్రీనివాసు, కోశాధికారి స్వర్ణమహాలక్ష్మి, సిబిఆర్ కార్యకర్తలు ఎస్. దొరబాబు, జిల్లా సమైక్య కోర్డినేటర్ ఎస్ఎ నాయుడు, తదితరుల పాల్గొన్నారు.

ఎస్పైను రిమూవ్ చేయాలి

-కాపు జెఎసి రాష్ట్ర కన్వీనర్ దాసు

కాకినాడ రూరల్ : రామచంద్రాపురం ఎస్పై నాగరాజును విధుల నుండి వెంటనే సస్పెండ్ చేసి రిమూవ్ చేయాలని రాష్ట్రకాపు జెఎసి కన్వీనర్ వాసిరెడ్డి ఏసుదాసు డిమాండ్ చేసారు. బుధవారం సాయంత్రం స్థానిక రమణయ్యపేట వాసిరెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కాపు నాయకులపై తెలుగుదేశం ప్రభుత్వం అణగత్రొక్కేందుకు కుట్ర చేస్తున్నట్లు కనబడు తుందన్నారు. గతంలో ముద్రగడ కుటుంబంపై పోలీసుల దాడి,ఇప్పుడు హోం మంత్రి రాజప్ప జిల్లాలోనే మాజీ మంత్రి జక్కంపూడి రామ్మో హనరావు కుమారుడు వైకాపా రాష్ట్ర యువజన నాయకుడు జక్కంపూడి రాజా రాజాపై ఎస్పై నాగరాజు, పోలీసు గూండాగిరిని ఖండించారు. బిసీ నాయకులు ఎస్పైని వెనకేసుకురావడం హాస్యాస్పదమన్నారు. తప్పు చేస్తే చట్టానికి ఎవరూ చుట్టంకాదన్నారు. ఈకార్యక్రమంలో రెడ్డం రాజా, దొడ్డిపట్ల అప్పారావు, అనిశెట్టి గంగాధరం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తూగోజిల్లా జక్కంపూడి రాజా పై రామచంద్రపురం ఎస్.ఐ నాగరాజు దాడి కి నిరసన కాకినాడ జిల్లా ఎస్పీ కార్యాలయం ఎదుట ధర్నాలో పాల్గొన్న జిల్లా పార్టీ అధ్యక్షుడు కూరసాల కన్నబాబు, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి కోఆర్డినేటర్ పినిపే విశ్వరూప్ మోహన్, జిల్లా వైకాపా నాయకులు పాల్గొన్నారు.

ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలి

తాళ్లరేవు : ఖరీఫ్‌లో రైతుల పండించిన ధాన్యానిక గిట్టుబాటు ధర చెల్లించి ప్రభుత్వం కౌలురైతులను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ కౌల రైతుల సంఘం డిమాండ్ చేసింది. తహశీల్దార్ లోదాజోసఫ్‌కు కౌలురైతుల జిల్లా అధ్యక్షుడు పల్లు రాజబాబు, మండల అధ్యక్షుడు వి. శేషారావులు వినతిపత్రం అందచేశారు. రైతు పండించిన ధాన్యానికి 100 కేజీల బస్తాలకు 2500 రూపాయలు చెల్లించాలని ఆ పత్రంలో కోరారు. రైతుల పండించిన వరిపంటకు గిట్టుబాటు ధర చెల్లించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఎరువులు, పురుగులు మందల ధరలు అకాశంలో ఉన్నాయని కౌలు రైతులు ఆరోపించారు. ధాన్యం కోనుగోలు కేంద్రాలు నిరుపయోగంగా మారుతున్నాయని అందోళన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో కైలు రైతులు పి. ఈశ్వరరావు, బి. సూరిబాబు, ఎ. సత్తిరాజు, కె, నాగేశ్వరరావు, వి. నారాయణ, వి. సత్యనారాయణ, ఆర్. సత్యనారాయణ తదితరుల పాల్గొన్నారు.

ఎస్డీఐ ద్వారా జాగరూకత కార్యక్రమం

విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో భాగంగా, ఆరిలోవలోని స్కిల్ డెవలప్ మెంట్ ఇన్స్టిట్యూట్ చే ప్రభుత్వ బాలల గృహంలో వకృత్వ పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న హెచ్.పి.సి.ఎల్ కు చెందిన విజిలెన్స్ డెప్యూటీ జనరల్ మేనేజరు విజయ కుమార్ 100 మంది విద్యార్థులచే సమైక్యత ప్రతిజ్ఞ చేయించి, పసితనంలోని స్వచ్ఛతను ఎదిగేదశలో ఎన్ని అవరోధాలెదురైనా కోల్పోరాదని ఆశించారు. సూపరింటెండెంట్ వీరయ్య ఆధ్వర్యంలో సిబ్బంది అందరూ హెచ్.పి.సి.ఎల్. వెబ్ సైట్ ద్వారా ఇంటెగ్రిటీ ప్రతిన పూనారు.

ఒక్క సీన్ కోసం 25 కోట్లు

బాహుబలి అనే సినిమా తో ఒక్కసారిగా మొత్తం సీన్ మారిపోయింది. మామూలు టాలీవుడ్ హీరో కాస్తా జాతీయ స్థాయి నటుడయ్యాడు. ఇప్పుడు అదే రేంజ్ లో తన తర్వాతి సినిమాలు కూడా ఉండాలి కదా. అందుకే ఖర్చు విషయం లో ఏమాత్రం వెనక్కితగ్గటం లేదు "సాహో" టీమ్. ఇప్పటికే సాహో బడ్జెట్ 150 కోట్లు. ఇంత భారీ స్థాయిలో తెరకెక్కుతున్న సాహో మూవీని ఇండియాలోనే కాకుండా ఖరీదైన లొకేషన్లు అబుదాబి, రొమేనియా వంటి ప్రాంతాలలో చిత్రీకరణ జరిపేందుకు ప్లాన్ చేస్తున్నారు. కత్తి ఫేమ్ నీల్ నితిన్ ముఖేష్ ప్రతి నాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రాన్ని తెలుగు, తమిళం, హిందీ భాషలలో విడుదల చేయనున్నారు. ప్రభాస్ కెరీర్లో ఇది 19వ సినిమా. రూ. 150 కోట్ల బడ్జెట్ ఖర్చు పెడుతున్నపుడు అందుకు తగిన విధంగానే మార్కెటింగ్ ప్లాన్స్ కూడా ఉంటాయి. నిర్మాతలు అవన్నీ బేరీజు వేసుకుని మరీ ఇంత బడ్జెట్ పెట్టడానికి ముందుకు వచ్చినట్లు తెలుస్తోంది. ఇప్పుడు ప్రభాస్ కి ఉన్న క్రేజ్ ని బట్టి చూస్తే ప్రీ రిలీజ్ బిజినెస్ లోనే పెట్టుబడులు చేతికి వచ్చేస్తాయన్న ధీమాతో ఉన్నారు. ఈ చిత్రం వర్ధమాన చిత్రాల్లో ఒక సంచలనమయ్యేలా వుండాలని ప్లాన్ చేసారు. దర్శకుడు సుజిత్‌కి పెద్ద సినిమా తీసిన అనుభవం లేకపోయినా కానీ అతనిపై నూట యాభై కోట్ల ప్రాజెక్ట్ బాధ్యతని మోపారు. యాక్షన్ సీన్లు హాలీవుడ్‌కి ఏమాత్రం తీసిపోకుండా తీయడానికి సుజిత్ ప్లాన్ చేస్తున్నాడు. ఇందులో ఇరవై నిమిషాల పాటు సాగే ఒక ఛేజ్ సీక్వెన్స్‌ని హాలీవుడ్ స్టంట్ మాస్టర్‌తో చేయిస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్స్‌కి పని చేసిన నిపుణులు దీనికి వర్క్ చేస్తున్నారు. ఈ సీన్ కోసమే పాతిక కోట్లకి పైగా ఖర్చు పెడుతున్నారట. పాతిక కోట్లంటే ఏ మీడియం రేంజ్ హీరోతో అయినా ఒక భారీ బడ్జెట్ సినిమా తీసేయవచ్చు.

చిత్రభాను

జైసింహా ఫస్ట్‌లుక్ వచ్చేసిందోచ్



నందమూరి బాలకృష్ణ అభిమానులు ఎంతగానో ఎదురుచూసిన తరుణం వచ్చేసింది. బాలయ్య 102వ చిత్రం జైసింహా ఫస్ట్‌లుక్ బుధవారం విడుదలైంది. తొలి ప్రచార చిత్రంలో బాలయ్య తనదైన స్టైల్‌లో అదరగొట్టారు. చేతిలో కర్రపట్టుకుని పోరాడుతున్నట్లు కనిపించారు. పోస్టర్‌లో ప్రజలు ధర్నా చేస్తున్న దృశ్యాన్ని చూపించారు. దీంతోపాటు అందులోని బాలయ్య తండ్రి, నటసార్వభౌముడు నందమూరి తారక రామారావు విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

కె.ఎస్. రవికుమార్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. నయనతార కథానాయిక పాత్ర పోషిస్తున్నారు. హరిప్రియ, నటాషా దోషి ప్రధాన పాత్రల్లో కనిపించనున్నారు. సీకే ఎంటర్‌టె%న్‌మెంట్స్ పతాకంపై సి. కల్యాణ్ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సంక్రాంతి సందర్భంగా జనవరి 12న సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ అరకులో జరుగుతోన్నట్లు తెలుస్తోంది.

దీని తర్వాత బాలయ్య.. ఎన్టీఆర్ బయోపిక్‌లో నటించనున్నారు. తేజ ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నారు. తెలుగు, హిందీ భాషల్లో ఈ సినిమాను రూపొందించనున్నారు.

బాలీవుడ్ బిగ్‌బాస్ హౌస్‌లో వెరైటీ టాస్క్

బిగ్ బాస్ ఇంతకుముందంటే మనదగ్గర ఎక్కువ పాపులర్ కాలేదు గానీ ఈ సెలబ్రిటీ షో బాలీవుడ్ నుంచి తెలుగు ఫార్మేట్ లో కూడా మొదలయ్యి జనాలని ఆకట్టుకునే సరికి ఇప్పుడు బాలీవుడ్ లో ప్రసారం అవుతున్న బిగ్ బాస్ సీజన్ 11 మీద మనవాళ్ళు కూడా బాగానే ద దృష్టి పెట్టారు అందుకే కాబోలు సౌత్ స్టార్లమీద కూడా సెతర్లు వేస్తూ కాస్త కాంట్రవర్సీ చేసి మరీ జనాలని ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారు పార్టిసిపెంట్స్. ఇక ఈ షోలో కాంట్రవర్సీ కంటెస్టెంట్ గా పేరు తెచ్చుకున్న హీనా ఖాన్ మరీ రెచ్చిపోతోంది.. పనిలో పనిగా కాస్త మసాలా విషయాలని కూడా కలిపి మరీ షో ని బాగానే రక్తి కట్టిస్తున్నారు... ఈ వారం బిగ్ బాస్ హౌస్‌లో హాట్ టాపిక్ ఏమిటంటే కండోం ఎలా వాడాలో నేర్చుకోవటం... అదే సెక్స్ ఎడ్యుకేషన్ అన్న మాట ఈ విషయం తెలియని వాళ్ళెవరుంటారు? అన్న అనుమానం మీకే కాదు వాళ్ళకీ వచ్చే ఉంటుంది గానీ అలా మాట్లాడితేనే కదా షో టీఆర్పీలు పెరిగి పోయేది. అందుకేనేమో ఈ వారం అంతా సెక్స్ ఎడ్యుకేషన్ మీద అవేర్‌నెస్ తేవాలంటూ సల్మాన్ టాస్క్ ఇచ్చాడు. అందుకే బయటకూడా ఫ్రెండ్సే అయిన హీనా ఖాన్, శిల్పా షిండే ఇద్దరూ కలిసి ఇంకో కంటెస్టెంట్ సప్నా చౌదురీ కి కాండోం ఎలా వాడాలో చెప్పారన్న మాట.. హర్యాణాలోని రోహ్‌తక్ కి చెందిన సప్నా ప్రస్తుతానికి డెల్లీలో స్థిరపడింది. ఈ అమ్మాయి అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని హీనా, శిల్పా ఎలా ఆడేసుకుంటున్నారో జనాలకు కూడా బాగానే అర్థమవుతోంది. సప్నాకి అసలు కండోమ్స్ ఎందుకు వాడతారో, ఎవరు వాడతారో తెలియదట.. పాపం ఈ ఇద్దరూ ఆ అమ్మాయిని "ఎడ్యుకేట్" చేసారు. హీనా ఖాన్ అసలు కండోంస్ ఎంత ముఖ్యమో సేఫ్ సెక్స్ కీ కండోం కీ ఉన్న సంబందం ఏమిటో చక్కగా వివరించేసింది. అప్పటిదాకా అంతా తెలిసినట్టే మొహం పెట్టిన సప్నా "అసలు కండోం ఎలా వాడతారు?" అని అడగటంతో ఇద్దరూ షాకయ్యారు.

వరుస లీకులతో పిచ్చెక్కిపోతున్న క్రిష్?

బాలీవుడ్ బ్యూటీ కంగనా రనౌత్ ప్రధాన పాత్రలో వస్తున్న కొత్తచిత్రం 'మణికరి?క'. ఇందులో సోనుసూద్, సురేష్ ఒబెరాయ్, అతుల్ కులకరి? ఇతర ముఖ్యపాత్రల్లో కనిపించనున్నారు. ఝాన్సీ లక్ష్మీభాయ్ జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమా తెరకెక్కిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా ఫస్ట్?లుక్ ఇంకా విడుదల కాలేదు. అయితే ఈ సినిమా సెట్?లో తీసిన పలు ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో ప్రత్యక్షమయి తెగ చక్కర్లు కొడుతున్నాయి. బాలీవుడ్ భామ కంగనారనౌత్ ప్రస్తుతం మణికరి?క.. ది క్వీన్ ఆఫ్ ఝాన్సీ చిత్రంలో నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే సగం షూటింగ్ ని కూడా పూర్తి చేసుకున్న చిత్ర యూనిట్ ఇన్ని రోజులు కంగనా కు సంబంధించిన ఫోటోలను రిలీజ్ చేయలేదు. కానీ అనధికారికంగా తీసిన ఫోటోలు ఎప్పటికప్పుడు బయటకు వస్తూనే ఉన్నాయి.

సినిమాను తెరకెక్కిస్తున్న క్రిష్ కంగనాకు స్క్రిప్ట్ చెబుతున్నట్లుగా ఒక ఫోటోలో కనిపిస్తుండగా.. మరో ఫోటోలో ఝాన్సీ లక్ష్మీభాయ్?గా చీరకట్టులో కంగనా కనిపించడం ఆసక్తి కలిగిస్తోంది.

చంద్రబాబు పాలనలో రాష్ట్రం అధోగతికి దిగజారింది

విశాఖపట్నం : తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అన్ని రంగాల్లో కుంటుపడిందని అబద్దపు మాటల తప్పించి చంద్రబాబు చేసింది ఏమీలేదని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కొయ్య ప్రసాదరెడ్డి ఎద్దేవాచేశారు. బుధవారం ఉదయం నగర పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంతో పరిపుష్టిగా ఉన్న రాష్ట్రం చంద్రబాబు హయాంలో అధోగతికి దిగజారిందని విమర్శించారు. పెట్టుబడులు సదస్సులు నిర్వహించిన చంద్రబాబు పరిశ్రమలకు లక్షల కోట్లు పెట్టుబడులు వస్తాయని నమ్మించారు కనీసం పది వేల కోట్లు కూడా తీసుకు రాలేకపోయారని ఆరోపించారు. ఈ ప్రభుత్వ విధానలతో చిన్న, మధ్య తరహా పరిశ్రమలు మూతపడ్డాయన్నారు. పరిశ్రమలపేరుతో తనవారికి చౌకగా భూములు కట్టుబెడుతున్నారన్నారు. రాష్ట్రంలో అనేక రకాల వ్యాధులకు గురై ప్రజలు చనిపోతున్న ఎలాంటి చర్యలు లేవన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు నానాటికీ క్షీణిస్తున్నాయన్నారు. విశాఖలో ఇంతవరకు కొత్తగా ఒక ఐటీ కంపెనీ కానీ పరిశ్రమకాని రాలేదన్నారు. పెట్టుబడుల నెపంతో చంద్రబాబు అనవసరంగా ఖర్చుచేస్తున్నారని దుయ్యబట్టారు. ఈ విషయాలను ప్రజలకు తెలియజెప్పేందుకు వైస్సాఆర్ నేత జగన్ ఈ నెల 6 నుండి ప్రజా సంకల్ప యాత్ర చేస్తున్నారని అందరూ పాల్గొని యాత్రను విజవంతంచేయాలన్నారు. ఈ సమావేశంలో వైస్సార్ సిపి నాయకులు రొంగలి జగన్నాధం, పక్కి దివాకర్, బర్కత్‌ఆలీ, నగర మహిళా అధ్యక్షురాలు గరికిన గౌరీ, పిలా వెంకటలక్ష్మి, బోను శివరామకృష్ణ, పీతల మూర్తి యాదవ్, ఎస్. చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

నలుగురు మావోయిస్టులు లొంగుబాటు

విశాఖపట్నం : విశాఖ ఏజెన్సీలోని గాలికొండ ఏరియాదళ కమిటీ సభ్యులుగా ఉంటూ పలు విధ్వంసకర సంఘటనలకు పాల్పడి అలజడులు సృష్టించిన నలుగురురు బుధవారం ఉదయం విశాఖ రూరల్ ఏర్పీ రాహుల్‌దేవ్ శర్మ ఎదుట లొంగిపోయారు. గడిచిన కొన్నేళ్లుగా మావోయిస్టు పార్టీలో ఉంటూ ప్రభుత్వ ఆస్తుల ధ్వంసంలో పలువురిని పోలీసు ఇన్‌ఫార్మర్ల పేరిట హతమర్చడంలో కీలకపాత్ర పోషించిన 4గురు గాలికొండ ఏరియా కమిటీదళ సభ్యుల్లో పరివర్తన కానవచ్చింది. నక్సలిజంలో కొనసాగుతూ చేయగలిగేదేమిలేదనిభావించి జనజీవన స్రవంతిలో కలిసిపోతున్నట్లు అసభ్యులు ప్రకటించారు. అందులో జికెవీధి మండలం పెదపాడు గ్రామం దేవరా పల్లి పంచాయితీకి చెందిన కొర్రా బలరాం(28) అదే గ్రామానికి చెందిన కొర్రా సత్తి ఎలియాస్ బరను ఎలియాస్ (30), పొంగి గణేష్ (26) డిప్పల వెంకట్రావ్‌లు ఉన్నారు. ఈ నలుగురు ముఖ్యంగా 2009 నుంచి 2017 వరకు గాలికొండ కమిటీ దళం సభ్యులుగా పని చేస్తూ 303 తుపాకీ వాడేవారు. 2009లో వంతల మాలతిని కొత్త పాలెం వద్ద హతమార్చడంలో 2010లో లంకపాకలు వద్ద ఎలక్ట్రికల్‌టవర్‌ను పేల్చివేసిన సంఘటనలో2016 సంవత్సరంలో ముక్కాలి కుంకుంపూడి వద్ద హత్యచేసిన సంఘటనలో కీలకపాత్ర పోషించిన ఈ దళసభ్యులు మావోయిస్టులు దుశ్చర్యలు వారు చెప్పే పనులను చేయడం వలన ఉపయోగంలేదని గ్రహించి జవజీవన స్రవంతిలో కలిసిపోయేందుకు సిద్దపడి వచ్చారని ఏస్పీ రాహుల్‌దేవ్ శర్మ స్పష్టం చేశారు.

గ్రామ రూపురేఖలు మార్చిన ఐఏఎస్ భార్య

న్యూఢిల్లీ : ఐఏఎస్ అధికారి భార్య అంటే.. ఆమె జీవితం ఎలా ఉంటుందో వూహించుకోవచ్చు. సమాజంలో ప్రత్యేక హోదా.. మంచి గౌరవం దక్కుతాయి. ఎక్కడికి వెళ్లినా అతిథి మర్యాదలకు ఎలాంటి లోటూ ఉండదు. కానీ దిల్లీకి చెందిన ఐఏఎస్ అధికారి అరుణ్‌కుమార్ సతీమణి రీతూ జైస్వాల్ మాత్రం అలాంటి ఆర్భాటాలకు దూరంగా ఉంటారు. చిన్ననాటి నుంచే ఆమెకు అలవడిన సామాజిక సేవే ఆమెను నిరాడంబరమైన వ్యక్తిగా తీర్చిదిద్దింది. ఆమె తీసుకున్న చొరవ బిహార్‌లోని ఓ గ్రామపంచాయతీ రూపురేఖల్ని మార్చేసింది. రీతూ జైస్వాల్.. బిహార్‌లోని వైశాలి ప్రాంతంలో జన్మించారు. సామాజిక సేవంటే ఆమెకు ఇష్టం. విద్యార్థి దశలో ఉన్నప్పటి నుంచే నిరుపేదలను ఆదుకునేందుకు స్థానికంగా నిర్వహించే సేవా కార్యక్రమాల్లో పాల్గొనేవారు. ఈ క్రమంలో ఆమె ఎకనామిక్స్‌లో పీజీ పూర్తి చేశారు.

నష్టాల మార్గంలో బుల్లెట్ రైలు

ముంబయి: బుల్లెట్ రైలు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిన మార్గం నష్టదాయకమైందనే విమర్శలు వస్తున్నాయి. ఆర్టీఐ కింద వచ్చిన ఓ దరఖాస్తుకు సమాధానంగా రైల్వేశాఖ ఈ విషయాన్ని వెల్లడించింది. ప్రస్తుతం ముంబయి-అహ్మదాబాద్ మధ్య బుల్లెట్‌రైలు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. కానీ ఈ మార్గంలో ఇప్పటికే ప్రయాణిస్తున్న రైళ్లలో 40శాతం సీట్లు ఖాళీగా ఉంటున్నట్లు రైల్వే శాఖ తెలిపింది. గత మూడునెలల్లో ఈ మార్గంలో సీట్లు భర్తీ కాకపోవడంతో రైల్వేశాఖకు రూ.29.9 కోట్లు నష్టం వాటిల్లింది.

ముంబయికి చెందిన ఆర్టీఐ కార్యకర్త అనిల్ గల్గలీ అడిగిన ప్రశ్నకు పశ్చిమ రైల్వే కమర్షియల్ మేనేజర్ స్పందించారు. జులై 1 నుంచి సెప్టెంబర్ 30 మధ్య ఈ మార్గంలో ఆదాయ వివరాలను వెల్లడించారు. ఈ మార్గంలో తిరిగే మొత్తం 63 రైళ్ల నుంచి రూ.29 కోట్లు నష్టం వాటిల్లినట్లు సమాధానంలో పేర్కొన్నారు. ఈ మార్గంలో శతాబ్ది ఛైర్‌కార్ రైలు మాత్రమే అత్యంత రద్దీగా వెళుతుందని పేర్కొన్నారు. కొత్తగా ఎటువంటి రైలు ప్రతిపాదనలు లేవని పేర్కొన్నారు.

ఘనంగా సముద్రహారతి

విశాఖపట్నం : లోకకల్యాణార్థం విశ్వశాంతిని ఆకాంక్షిస్తూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం సౌజన్యంతో అమ్మ కొండవీటి జ్యోతిర్మయి సెంట్రల్ ట్రస్ట్, విశాఖ నగర శాఖ వారి ఆధ్వర్యంలో కార్తీక శుద్ధ ద్వాదశిని పురస్కరించుకుని జ్యోతిర్మయి నిర్వహణలో వైభవంగా సాగర తీరాన విష్ణుహారతి నిర్వహించారు.మంగళధ్వని, వేదమంత్రాల పఠనం, గోవింద నామ సంకీర్తనల నడుమ భక్తజన సందోహం తరలిరాగా సముద్రునికి పంచమృతములు సమర్పించి సాగరంపై వేంచేసియున్న విష్ణుమూర్తికి లక్ష్మీసమేతనునికి ఆశీ విష్ణుహారతిని అందజేశారు. అనంతరం జ్యోతిర్మయి ప్రసంగిస్తూ కార్తీక శుద్ధ ద్వాదశి నాడు సాగరునికి పంచామృతాభిషేకములు సమర్పించి క్షీరసాగరంపై వేంచేసియున్న శ్రీ మహావిష్ణువును ఆరాధించడం శుభప్రదమని, లోక కల్యాణానికి ఇది దోహదమని ఇది మన అందరికీ లభిస్తుందని అన్నారు. కార్యక్రమంలో సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ సంస్థ కోఆర్డినేటర్ ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి. రాజశేఖర్, కన్వీనర్ పుట్టా మోహన్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. సాగర తీరానికి వచ్చిన భక్తులందరూ ఓం నమో వేంకటేశాయ నామస్మరణను చేశారు. తదుపరి రైతులను చేనేత వస్త్రాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం జ్యోతిర్మయి అన్నమాచార్య సంకీర్తనలను మధురంగా ఆలపించి విచ్చేసిన భక్త జనుల హృదయాలను రంజింపజేశారు.

కౌన్సెలింగ్ కేంద్రాన్ని సందర్శన

ఆర్‌సెట్ కౌన్సెలింగ్‌పై సూచనలు
సర్టిఫికేట్ల పరిశీలనను వేగవంతం చేయాలి
అధికారులకు పలు సూచనలు చేసిన రిజిస్ట్రార్

ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఆన్‌లైన్ కౌన్సెలింగ్ కేంద్రాన్ని రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు బుధవారం సాయంత్రం సందర్శించారు. ఆర్‌సెట్ కౌన్సెలింగ్ జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. అభ్యర్థులకు సర్టిఫికేట్ల పరిశీలన వేగవంతం చేయాలని సూచించారు. పటిష్టంగా కౌన్సెలింగ్ నిర్వహించాలని సూచించారు. అధికారులకు పలు సూచనలు చేశారు

సెహ్వాగ్ ఒక్కరే కాదు.. కరుణ్ కూడా..

దిల్లీ: భారత్-న్యూజిలాండ్ మధ్య ఈ రోజు జరిగే మ్యాచ్‌లో ఫిరోజా కోట్లా మైదానంలోని రెండో ద్వారానికి భారత మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ పేరు పెట్టిన నంగతి తెలిసిందే. ఇందుకుగాను దిల్లీ అండ్ డిస్ట్రిక్ క్రికెట్ అసోసియేషన్(డీడీసీఏ) ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి సెహ్వాగ్‌ను ముఖ్య అతిథిగా ఆహ్వానించింది. ఈ క్రమంలో డీడీసీఏ ఓ తప్పిదం చేసింది. దీనిని గమనించిన నెటిజన్లు చురకలు అంటించారు.

డీడీసీఏ సిబ్బంది సెహ్వాగ్ తన అంతర్జాతీయ క్రికెట్లో ఎన్ని టెస్టులు, వన్డేలు ఆడాడు, సాధించిన రికార్డులను వివరిస్తూ ప్రత్యేకంగా బోర్డు ఏర్పాటు చేశారు. ఆ బోర్డులో భారత్ తరఫున టెస్టు క్రికెట్లో త్రిశతకం సాధించిన ఏకైక బ్యాట్స్‌మెన్ సెహ్వాగ్ అని పేర్కొన్నారు. కానీ, టెస్టు క్రికెట్లో మరో భారత ఆటగాడు కరుణ్ నయ్యర్ కూడా త్రిశతకం సాధించాడు. 2016లో చెన్నైలోని చిదంబరం మైదానంలో ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్టులో కరుణ్ 303 పరుగులు చేశాడు.

ఈ విషయాన్ని డీడీసీఏ మర్చిపోయింది. ఇక్కడ ఆశ్చర్యం కలిగించే మరో విషయం ఏమిటంటే ఐపీఎల్‌లో కరుణ్ దిల్లీ డేర్‌డెవిల్స్‌కే ప్రాతినిధ్యం వహించాడు. అయినా అతన్ని గుర్తుపెట్టుకోలేకపోయింది.

ఇది గమనించిన నెటిజన్లు సామాజిక మాధ్యమాల ద్వారా డీడీసీఏకు చురకలు అంటించారు.

మార్కెట్ల దూకుడు..మళ్లీ రికార్డ్ ముగింపు

ముంబై: దేశీయ స్టాక్‌మార్కెట్లు మరోసారి రికార్డు స్థాయిలవద్ద ముగిశాయి. ఆరంభం నుంచి దూకుడుమీద ఉన్న మార్కెట్లు ముగింపువరకు అదే ధోరణిని కొనసాగించాయి.

ప్రధానంగా బ్యాంకింగ్, టెలికాం, ఎఫ్ఎంసీజీ రంగాల భారీ లాభాలతో దలాల్ స్ట్రీట్‌లో బుల్ ర్యాలీ కొనసాగింది. ఇంట్రాడేలో సరికొత్త గరిష్టాలను అందుకున్న సెన్సెక్స్, నిఫ్టీ పటిష్ట స్థాయిలవద్ద ముగిశాయి. సెన్సెక్స్ 391పాయింట్లు ఎగిసి 33, 603 వద్ద, నిఫ్టీ106 పాయింట్ల లాభంతో 10, 440 వద్ద పటిష్టంగా ముగిశాయి. మార్కెట్ ముగిసిన తరువాత ఫలితాలను ప్రకటించిన భారతి ఎయిర్ టెల్ టాప్ గెయినర్‌గా నిలిచింది. దాదాపు అన్ని బ్యాంకుల షేర్లు లాభాల్లో ముగియగా ఐటీ, ఫార్మ షేర్లు స్వల్ప నష్టాలతో ముగిశాయి. ఐడియా, స్టేట్‌బ్యాంక్, ఐసీఐసీఐ, యాక్సిస్, హెచ్‌డీఎఫ్‌సీ, టాటా మోటార్స్, వేదాంతా, హెచ్‌యూఎల్, హిందాల్కో, ఐటీసీ లాభాలను ఆర్జించగా, ఐషర్, భారతి ఇన్‌ఫ్రాటెల్ అశోక్ లేలాండ్, డాక్టర్ రెడ్డీస్, యూపీఎల్, హెచ్‌సీఎల్ టెక్, జీ, టీసీఎస్, ఇన్‌ఫ్రాటెల్, పవర్‌గ్రిడ్, సన్ ఫార్మా, హెచ్‌పీసీఎల్ నష్టపోయాయి.

బుధవారం విశాఖపట్నం విమానాశ్రయానికి విచ్చేసిన శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యుడు కింజరపు రామ్మోహనాయుడుకు ఉత్తరాంధ్ర బిసి నాయకులు ఘన స్వాగతం పలికారు. భారతదేశ ప్రతినిధిగా ఐక్యరాజ్యసమితి సమావేశాలకు హాజరై తిరిగి రావడం జరిగింది. స్వాగత కార్యక్రమంలో డాక్టర్ గుంటూ మధు గౌతమ్, తిత్తి సాయి బలరాం, అర్జాల రమణ, జె.నాగేశ్వరరావు, పక్కల పాపారావు తదితరులు పాల్గొన్నారు.

మరణంలోనూ వీడని స్నేహబంధం..

న్యూయార్క్ ఉగ్ర ఘటనలో ఐదుగురు స్నేహితులు బలి

న్యూఢిల్లీ : దాదాపు మూడు దశాబ్దాల కిందట వారంతా కలిసి చదువుకున్నారు. కాలేజీ రోజులను ఉత్సాహంగా, సరదాగా గడిపారు. ఒకరికొకరు అన్నట్లుగా స్నేహబంధాన్ని పెనవేసుకున్నారు. అందుకేనేమో మరణం కూడా వారిని విడదీయలేదు. ఉగ్రదాడి రూపంలో వచ్చిన మృత్యువు వారి ఆనందాలను హరించింది. ఒకేసారి ఆ స్నేహితులను బలితీసుకుంది. అమెరికాలోని న్యూయార్క్‌లో ఉగ్రదాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో ఐదుగురు అర్జెంటినాకు చెందినవారు ఉన్నారు. అర్జెంటినాలోని రోసారియాకు చెందిన పదిమంది స్నేహితులు మూడు దశాబ్దాల కిందట ఒకే కాలేజీలో చదువుకున్నారు. వారు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి 30ఏళ్లయిన సందర్భంగా రీయూనియన్ ఏర్పాటు చేసుకున్నారు.

గీతం దంత వైద్య విద్యార్థుల ప్రతిభ

సాగర్‌నగర్ఃఎన్‌టిఆర్ ఆరోగ్య శాస్త్రాల విశ్వవిద్యాలయం నిర్వహించిన దంతవైద్య పరీక్షలలో గీతం దంతవైద్య విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. దంతవైద్య ఆఖరి సంత్సరం పరీక్షలకు 63 మంది విద్యార్థులు హజరు కాగా 59 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాదించారని గీతం దంతవైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.గంగాధ రావు తెలిపారు. ముగ్గురు విద్యార్థులు డిస్టింక్షన్‌లో ఉత్తీర్ణులు కాగా 40 మంది విద్యార్థులు ప్రథమ శ్రేణి లోను,16 మంది విద్యార్థులు ద్వితీశ్రేణిలోను ఉత్తీర్ణత సాధించారని వెల్లడించారు. డిస్టింక్షన్ సాధించిన దంత వైద్య విద్యార్థినులు ఎస్.నిఖిత, అయ్యిల సోమయాజుల ఝాన్సీ, ప్రగాడ వెంకట సాయి విశాలాక్షి స్నేహలను ప్రిన్సిపాల్ అభినందించారు. విలువతో కూడిన వైద్యవృత్తిని అందించాలని సూచించారు.

అది కోహ్లీ చిన్ననాటి కల

దిల్లీ: ప్రపంచ క్రికెట్‌ను శాసిస్తోన్న విరాట్ కోహ్లీపై ప్రశంసల వర్షం కురుస్తూనే ఉంది. అతను కష్టపడేతత్వం, ప్రదర్శన చూసి అభిమా నులు కోహ్లీని సూపర్‌స్టార్‌గా పిలుచు కుంటారు. తాజాగా భారత మాజీ సెలక్టర్ విక్రమ్ రాథోర్.. కోహ్లీపై ప్రశంసలు కురిపిం చాడు. అంతేకాదు కోహ్లీ చిన్ననాటి కల గురించి అభిమానులతో పంచుకున్నాడు.

సూపర్ స్టార్ అవ్వాలన్నది కోహ్లీ చిన్ననాటి కల. క్రికెట్, చదువు, సినిమా.. ఇలా ఏ విభాగంలో రాణించి సూపర్‌స్టార్ అవ్వాలనుకున్నది తెలియదు. ఇప్పుడు మాత్రం క్రికెట్‌లో సూపర్‌స్టార్ అయిపోయాడు. తన చిన్ననాటి కలను సాకారం చేసుకున్నాడు. అతడు ఎంతో గొప్ప ఆటగాడు. చాలా కష్టపడతాడు. క్రికెట్లో రికార్డులు బద్దలుకొట్ట డానికి, కొత్తవి సృష్టించడానికి అతడు అర్హుడు. దేశానికి ఎంతో పేరు తీసు కువస్తున్నాడు. అని విక్రమ్ తెలిపారు.

అనంతరం ప్రస్తుత భారత జట్టులోని బౌలింగ్ గురించి మాట్లాడుతూ.. ప్రస్తుతం జట్టులో మంచి బౌలర్లు ఉన్నారు.

గతంలో స్పిన్నర్లు ఉంటే ఫాస్ట్ బౌలర్స్ ఉండే వారు కాదు. ఫాస్ట్ బౌలర్స్ ఉంటే స్పిన్నర్లు ఉండే వారు కాదు. కానీ, ఇప్పుడు రెండు విభాగాల్లో బలంగా ఉంది. అని చెప్పారు.

డెంగ్యూ, మలేరియా వ్యాప్తి చెందకుండా
చర్యలు తీసుకోండి

విశాఖపట్నం: నగరంలో డెంగ్యూ, మలేరియా వ్యాధులు వ్యాప్తి చెందకుండా అన్ని ముందు జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని జివిఎంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా అందరు జోనల్ కమిషనర్లు ఏ.ఎం.ఓ.హెచ్‌లతో బుధవారం ఆయన 34వ వార్డు కార్యాలయం నుండి సెట్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. మలేరియా, డెంగ్యూ వ్యాధి గ్రస్తుల ఇళ్లతో బాటు పరిసర 50 ఇళ్లలో ఏంటిలార్వల్ స్ప్రేయింగ్, ఫాగింగ్ నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలు కూడా వారానికి ఒకసారి నిల్వ నీటిని పారబోసి డ్రైడే పాటించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు. ప్రతి ఇల్లు, అపార్టుమెంట్స్, కమర్షియల్ కాంప్లెక్స్ యజమానులు తడి - పొడి చెత్తను వేరు చేయడం, రెండు డబ్బాలలో వేసి పారిశుధ్య కార్మికులకు అందజేయాలి, అపార్టుమెంట్స్,అసోసియెషన్స్, కమర్షియల్ కాంప్లెక్స్ యజమానులు కంపోస్టింగ్ యంత్రాలను వినియోగించుకోవాలిని కొరారు. డిశంబరు 1 నుండి తడిపొడి చెత్త వేరు చేయడం కంపోస్టింగ్ చేయని వారి నుండి చెత్త సేకరణ నిలిపి వేయడంతో పాటు జరిమాన విధించునునట్లు స్పష్టం చేసారు. అదే విధంగా మెయిన్ రోడ్స్ పై స్వీపింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. డ్రెయిన్ క్లీనింగ్ రోబ్స్ పై నీరు నిల్వ లేకుండా చేయాలని పేర్కొన్నారు.ఖాళీస్థల యజమానులను గుర్తించి చెత్తను క్లీయిన్ చేయించడం శానిటరీ సిబ్బంది క్లీయిన్ చేసిజేరిమాన వేయడం చేయలని ఆదేశించారు. ఓడిఎఫ్ సహిత నగరమైనందున ఎక్కడా ఓడిఎఫ్ జరగకుండా ప్రత్యేకంగా దృష్టిసాధించాలని పేర్కొన్నారు. అదే విధంగా అన్ని పాఠశాలలో స్వచ్ఛత పై అవగాహన కల్పించడంతో దోమల నివారణ పై దోమలపై దండయాత్ర కార్యక్రమము నిర్వహించాలని పేర్కొన్నారు. అందరు జోనల్ కమిషనర్లు, ఏ.యి.లు హెచ్చు ఓడిలు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. అయితే 34వ వార్డు నరసింహనగర్‌లోహజరుపట్టి, బాయోమెట్రిక్‌ను పరిశీలించారు.అనంతరం వార్డు కార్యలయము పార్కును పరిశు భ్రంగా ఉంచాలని, వైటింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పర్యటనలో నాలుగో జోనల్ కమిషనర్ యస్. రవణమూర్తి, ఎ.యమ్,ఒ.హెచ్. మురళీమోహన్, ఇ.ఇ. కేశవరెడ్డి, ఏ.సి.పి రాజేశ్వర రావు, జోనల్ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీవారి ఆలయంలో కైశికద్వాదశి ఆస్థానం

తిరుమల : కైశిక ద్వాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం ఉదయం శ్రీవారి ఆలయంలో సాలకట్ల కైశిక ద్వాదశి ఆస్థానం నిర్వహించారు. వివిధ గ్రంధాల్లో పేర్కొన్న విధంగా స్థితికారుడైన మహావిష్ణువును మేల్కొల్పే పర్వదినాన్ని కైశిక ద్వాదశిగా వ్యవహరిస్తారు. సాక్షాత్తు మహావిష్ణువు స్వరూపంగా భావించే కలియుగ ప్రత్యక్ష దైవమైన వేంకటేశ్వరస్వామి కొలువైవున్న శ్రీవారి ఆలయంలో కైశికద్వాదశి మహోత్సవాన్ని ప్రతి ఏటా టీటీడీ ఘనంగా నిర్వహిస్తుంది. స్నపనమూర్తిగా పిలువబడే ఉగ్రశ్రీనివాసమూర్తిని శ్రీదేవి, భూదేవి సమేతంగా (ఒక్క కైశిక ద్వాదశి రోజు మాత్రమే) సూర్యోదయాతూర్వం, తెల్లవారుజామున 4.30 గంటల నుండి 5.30 గంటలలోపు ఆలయ అర్చకులు తిరుమాడ వీధులలో ఊరేగించారు. అనంతరం ఆలయం లోపల ఉదయం 5.30 గంటల నుండి 7.30 గంటల వరకు కైశికద్వాదశి ఆస్థానాన్ని పురాణపారాయణం ద్వారా నిర్వహించారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com

నృసింహ దీక్షలకు వేళాయెనే

సింహాచలం : శతాబ్దాల చరిత్ర కలిగిన శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామివారి దేవాలయంలో నృసింహ దీక్షల ప్రారంభ కార్యక్రమం ప్రారంభం కానుందని కార్యనిర్వాహణాధికారి రామచంద్రమోహన్ తెలిపారు . ఉగ్రం వీరం మహావిష్ణం జ్వలంతం సర్వతోముఖం నృసింహం భీషణం భద్రం... మృత్యోర్మృత్యం నమామ్యమి అంటూ భక్తకోటి చేసిన నారసింహస్వామి మాల మంత్రజపంతో సింహగిరి మార్మోగనుంది . సింహాద్రిపై అప్పన్న స్వామి దీక్షా కాలం వచ్చేసింది . అప్పన్న స్వామి దీక్ష చేపట్టడం వల్ల అంతా శుభం జరుగుతుందని భక్తులు నమ్ముతున్నారు. 41 రోజుల మండల దీక్షకు 30-11-17 నుండి 08-01-18 వరకు నిర్ణయించగా, 32 రోజుల దీక్షను 6-12-17 నుండి 08-01-18 వరకు నిర్ణయించినట్లు అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మండల దీక్షలను సింహగిరిపైన నృసింహ మండపంలో ప్రారంభిస్తారు. 32 రోజుల దీక్షలను గిరిజన ప్రాంతాల్లోని భక్తుల సౌకర్యార్థం స్వామివారి ధర్మప్రచార రథంలో దేవస్థానం అర్చకులు ఆయా ప్రాంతాలకు వెళ్లి స్వయంగా విధివిధానాలు బోధించి భక్తులకు దీక్షాధారణ చేస్తారని అధికారులు స్పష్టం చేశారు. దీక్షలు విరమణ రోజున నృసింహ హోమం, మహా పూర్ణాహుతి, శాంతి కల్యాణంతో దీక్షలు పరిపూర్ణం చేయనున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. నియమాలు దీక్షలు ఆచరించే భక్తులు బ్రహ్మముహూర్తంలో నిద్రలేవాలని, నదిలోకాని, తటాకంలో కాని, బావి నీటిలో కాని స్నానమాచరించాలని, నుదుటిన తిరునామం ధరించాలని, చందనం రంగు వస్త్రాలు వేసుకోవాలని, బ్రహ్మచర్యం పాటించాలని, ప్రాతఃకాలంలోను, సాయంత్రం సంధ్యాకాలంలోను స్వామివారి సుప్రభాతం సంకీర్తనలు చేయడం, స్వామివారికి నివేదించిన ప్రసాదాన్ని మాత్రమే స్వీకరించాలని, దీక్ష విరమణ రోజున మహాపూర్ణాహుతిలో వినియోగించే ద్రవ్యాలను తిరుముడిగా సమర్పించాలని నియమాలను నిర్దేశించారు. పదేళ్లలోపు ఆడపిల్లలు, 50 సంవత్సరాలు దాటిన మహిళలు మాత్రమే దీక్షలు ఆచరించాలని స్త్రీలకు వయస్సును నిర్దేశించారు. వీటితో పాటు దీక్షా కాలంలో చేయకూడని పనులను కూడా నియమావళిలో సూచించారు. దీక్షా సమయంలో ధరించిన మాల, ప్రతివారు దీక్ష అనంతరం పూజా మందిరాల్లో భద్రపరచాలని సూచించారు. ఈ సందర్భంగా కార్యనిర్వాహణాధికారి కోడూరి అచ్యుత రామచంద్రమోహన్ మాట్లాడుతూ నృసింహస్వామివారి దీక్షలకు విస్తృత ప్రచారం కల్పిస్తామని ప్రకటించారు. గత ఏడాది నృసింహ దీక్షలు అధికారికంగా దేవస్థానం నిర్వహించడం శుభపరిణామమని ఆయన అన్నారు. భక్తులే స్వయంగా

దీక్షలు స్వీకరించి కొన్నేళ్లుగా కొనసాగించడం జరిగిందని ఆయన చెప్పారు. నృసింహ దీక్షలు భవిష్యత్తులో లక్షలాది మంది ఆచరించే స్థాయికి రావాలని ఆయన ఆకాంక్షించారు. ఇందుకోసం దేవస్థానం శక్తివంచన లేకుండా కృషి చేస్తుందని ఇఒ భరోసా ఇచ్చారు. దీక్ష ఆచరించిన భక్తులకు ప్రత్యేకమైన సదుపాయాలు కల్పించనున్నట్లు ఆయన ప్రకటించారు. ప్రతిరోజూ స్వామివారి దర్శనభాగ్యం, రవాణా సదుపాయం ఉచితంగా కల్పిస్తామని ఆయన అన్నారు. వంద రూపాయల ప్రత్యేక క్యూలైన్లో దీక్షాపరులకు ఉచిత ప్రవేశం కల్పిస్తామని ఆయన చెప్పారు.

వాల్తేరు డిపో నుంచి కార్తీక మాస ప్రత్యేక బస్సులు

విశాఖపట్నం : ఎపిఎస్ఆర్టిసి వాల్తేరు డిపో ఆధ్వర్యంలో కార్తీకమాసాన్ని పురస్కరించుకొని ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ ఎ. గంగాధర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా ఎ. గంగధార మాట్లాడుతూ పంచారామక్షేత్రానికి సంబంధించి అమరావతి, భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారామం పుణ్యక్షేత్రాలకు గ్రూపులు లేదా విడివిడిగా వళే భక్తులు తమపేర్లను నమోదు చేసుకొవాలన్నారు. అరకువేలీ, గోవిందపురం, పుణ్యగిరి, దేవిపురం, ఋషికొండ, ఎర్రదిబ్బలు, జూపార్కు, ఆర్కేబీచ్, యారాడకొండ, ముడసర్లోవ మరియు తమకు నచ్చిన పిక్నిక్ స్పాట్‌లకు వళ్లేవారికి ఆదివారం, సోమవారాలల్లో ప్రత్యేక బస్సు సర్వీసులు నడుపుచున్నామని వీటి సంబంధించి తమను సంప్రదిస్తే వారివారి ప్రదేశాలకు బస్సులను పంపిస్తామని తెలిపారు. మరిని వివరాలకు 7382825590, 7382913412, 7382918412 సంప్రదించవచ్చన్నారు.

దొంగతనం కేసులో నిందితులకు శిక్ష ఖరారు

రావులపాలెం : మండల పరిధి గోపాలపురంలో గత మార్చినెలలో కునూరి వెంకట సుబ్బారావు ఇంటిలో జరిగిన దొంగతనంపై పురోగతి సాధించినట్లు ఎస్సై సిహెచ్ విద్యా సాగర్ తెలిపారు. వివరాల్లోకి వెళితే ఫిర్యాది మార్చి 6న హైదరాబాద్ వెళ్ళినట్లు మూడు రోజుల తరువాత అతని మరదలు జరిగిన దొంగతనంపై సమాచారం ఇచ్చిందని, తాను ఇంటికి వచ్చి చూసేసరికి ఇంటి తలుపులు పగలుగొట్టి బీరువాలో ఉన్న బంగారు వెండి వస్తువులు, నగదు చోరీ చేసినట్లు ఫిర్యాదు చేసాడని, అనుమానితులుగా షేక్ అజీజ్‌ను చీకట్ల సతీష్ లను గుర్తించినట్లు ఆయన తెలిపారు.

ప్రారంభమైన వరి కోతలు

ఆలమూరు : ఆలమూరు మండలంలో వరికోతలు ప్రారంభమయ్యాయి. మండలంలో 11,122 ఎకరాలలో వరి ఖరీఫ్‌సాగు జరిగింది. రైతులు స్వర్ణరకం ఎక్కువగా సాగుచేసారు. ఈ సంవత్సరం ఆశాజనకంగానే పంట దిగుబడులు వుంటాయని రైతులు ఆశిస్తున్నారు. అయితే పంట చేతికొచ్చే సమయంలో వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడంతో రైతు నష్టపోవడం జరుగుతోంది. ఇప్పుడు మండలంలో పలు గ్రామాలలో పంట కోతకు రాగా కొంచెం ఆలస్యంగా ఊడ్చిన వరిచేలు వారం పదిరోజులలో కోతకు వచ్చే పరిస్థితులు వున్నాయి. అలాగే పలుచోట్ల గింజ గట్టిపడే పరిస్థితులలో వెన్నులు ఎక్కువగా వుండి వరి నేలకు ఒరిగాయి. గత కొన్ని రోజుల నుండి వాతావరణ మార్పులు జరిగి మబ్బులు వేస్తుండటంతో రైతులు కొద్దిపాటి పచ్చిగా వున్నా వరి కోతలు ప్రారంభించారు. గత నాలుగు రోజులుగా మండలంలో ప్రారంభించిన ఈ కోతలు సుమారు 10% జరిగాయని వ్యవసాయాధికారులు తెలిపారు. యంత్రాలుతో కోతలు చేస్తే పశువులకు పశుగ్రాసం ఎండుగడ్డి వుపయోగపడదని, ఖర్చు అధికంగా వున్నా కొందరు రైతులు కూలీలచే కోయించి కుప్పలు వేస్తున్నారు. ప్రస్తుతం మగకూలీ రేటు రూ.400/-, 450/-లు వుండగా ఆడకూలీ రేటు రూ. 300/-, 350/- వున్నట్లుగా పలువురు రైతులు చెపుతున్నారు. పదిరోజులు పాటు ప్రకృతి అనుకూలిస్తే 90% వరకు కోతలు పూర్తగునని పలువురు రైతులు ఆశిస్తున్నారు.

సత్యదేవున్ని దర్శించిన జెసి మల్లికార్జునరావు

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారిని తూ.గో.జిల్లా జాయింట్ కలెక్టర్ మల్లికార్జునరావు కుటుంబ సమేతముగా స్వామివారిని దర్శించారు.ఆయనకు ఆలయ మర్యాదలతో ఈవో ఈరంకి. జగన్నాధరావు స్వాగతము పలికారు.దర్శనానంతరం వేదపండితులు మహదాశీర్వాదము అందించిన ఈవో జగన్నాధరావు స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఆయన వెంట పెద్దాపురం ఆర్డీవో విశ్వేశ్వరరావు ఆరై భాస్కర ప్రసాద్ ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దేవాదాయ మంత్రికి దేవస్థానం తరుపున జన్మదిన శుభాకాంక్షలు

అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం తరుపున బుధవారం జన్మదినోత్సవం జరుపుకొంటున్న దేవాదాయ ధర్మా దాయశాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావుని పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలోని ఆయన స్వగృహము నందు అన్నవరం దేవస్థానం సహాయ కార్యనిర్వహనాధికారి పిఆర్వో తులా .రాముడు, వేదపండితులు కలసి ఆయనకు వేదపండితులచే మహదాశీర్వచనముచేసి శ్రీ స్వామివారి తరపున ఆశీర్వాదము గావించి ప్రసాదాన్ని అందజేశారు.

ఏకరూప దుస్తులు పంపిణి

పెదపూడి: ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఉత్తమ విద్యను బోధిస్తున్నారని మాజీ మండల ఉపాధ్యక్షుడు ముమ్మిడి రాజబాబు అన్నారు. కాకినాడ రూరల్ మండలం గంగనాపల్లి గ్రామంలో మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు జానకీ బాయ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ముమ్మిడి రాజబాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ విద్య బోధిస్తున్నారని, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారని పిల్లలను తమ తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని ఆయన అన్నారు. అనంతరం 95 మంది పిల్లలకు యూనిఫామ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్ చార్జ్ సర్పంచ్ అంబటి జీవన కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

నిరుద్యోగులకు ఉపాధి హామీ అభూతకల్పనే

చేసుకునేందుకు భారత్ అనువుగా లేదు. పెద్ద నోట్ల రద్దు, జీఎస్‌టీ కారణంగా దేశ ఆర్థిక వ్యవస్థ ఆందోళనకర పరిస్థితుల్లో ఉంది. అని రాహుల్ విమర్శించారు.

ఆర్టీసీ బస్సు డ్రైవర్లుగా 50 శాతం మహిళలే

కార్యక్రమంలో భాగంగా భారీ వాహనాల్లో ఉచితంగా మహిళలకు డ్రైవింగ్ ఇవ్వడమే కాకుండా.. ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ కూడా ఇవ్వనున్నారు. చైనా, బ్రిటన్, ఇటలీలలో మహిళలు బస్సు డ్రైవర్లుగా ఉన్నారు. ప్రభుత్వం రవాణా ఏజెన్సీలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించిన తొలి రాష్ట్రంగా కర్ణాటక పేరులోకి రానుందని రెవన్నా చెప్పారు. ఈ ఉద్యోగాలను స్వీకరించడానికి మహిళలను ప్రోత్సహించాలని, అందుకోసం ఓ స్పెషల్ పాలసీ కావాలని మంత్రి చెప్పారు. త్వరలోనే అభ్యర్థులను పిలిచి ట్రైనింగ్ ఇవ్వనున్నట్టు కేఎస్ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ఆర్ ఉమాశంకర్ తెలిపారు. కేఎస్ఆర్టీసీ, బీఎంటీసీ ఇలా నియామకాలు చేపట్టడం తొలిసారి కాదు. ఇతర ప్రభుత్వ ఉద్యోగం మాదిరిగా అంతకముందు కూడా 30 శాతం డ్రైవర్ పోస్టులను మహిళలకే కేటాయించారు.

నేరం రుజువైతే జీవిత కాల నిషేధం

చేయకుండా జీవిత కాలం పాటు నిషేధం విధించాలని తెలిపింది. అయితే కేంద్ర ప్రభుత్వం దీనికి విరుద్ధమైన అఫిడవిట్‌ను దాఖలు చేసింది. పిటిషనర్ విజ్ఞప్తిని అమలు చేయడం సాధ్యం కాదని తెలిపింది. ఈ పిల్‌ను తోసిపుచ్చాలని కోరింది.

భారీ స్థాయిలో సంక్షేమ పథకాల యూనిట్ల గ్రౌండింగ్ మేళా

వ్యక్తం చేశారన్నారు. ఫలితంగా ప్రభుత్వం మంజూరు చేస్తున్న పలు బ్యాంకు లింక్డు యూనిట్లు బ్యాంకర్ల అలక్ష్యం వల్ల నీరుగారిపోతున్నాయంటూ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. పలు బ్యాంకు లింక్డు పథకాలు బ్యాంకర్ల వద్ద పెండింగ్‌లో ఉండిపోతూ యూనిట్ల స్థాపనకు నోచుకోవడం లేదన్నారు. లబ్ధిదారులు బ్యాంకర్ల చుట్టూ పలు సార్లు ప్రదక్షిణ చేస్తూ విసిగివేసారిపోతున్నారన్నారు. ఈ విషయంలో ఇక ఏమాత్రం ఉపేక్షించే ప్రసక్తి లేదని, అలక్ష్యం ప్రదర్శించే బ్యాంకర్లపై కఠిన చర్యలు తీసుకుంటామన్న ఆయన హెచ్చరించారు. ఇదే తీరు కొనసాగితే కేంద్ర ఆర్థిక సేవల శాఖ, రాష్ట్ర స్థాయి బ్యాంకర్స కమిటీకి ఫిర్యాదు చేస్తూ బ్యాంకర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రాష్ట్రంలోనే అత్యంత మెరుగైన అభివృద్ధి రేటును నమోదు చేసుకుంటున్న విశాఖ జిల్లా ఈ పథకాల మంజూరులో 11వ స్థానంలో నిలవడంపై ప్రిన్సిపాల్ సెక్రటరీ రావత్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గత ఏడు మాసాల కాల వ్యవధిలో కేవలం 31 శాతం లక్ష్యాలను సాధించడంపై బ్యాంకర్ల తీరును తప్పుపట్టారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ విశాఖ బ్యాంకు కేవలం 3 శాతం లక్ష్యాలను సాధించడంపై జిల్లా కంట్రోలర్ అగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఆంధ్ర బ్యాంకు 22 శాతం, జిల్లా సహకార బ్యాంక్ 51 శాం, కెనరా బ్యాంక్ 52 శాతం లక్ష్యాలను సాధించడంపై తప్పుపట్టారు. లీడ్ డిస్ట్రిక్ట్ బ్యాంక్ అయిన ఎస్‌బిఐ కూడా 25 శాతం లక్ష్యాన్ని సాధించడంపై అసంతృప్తిన వ్యక్తం చేశారు. ఈ నెల 15వ తేదీలోపు శత శాతం యూనిట్లను మంజూరు చేయాలని లేని పక్షంలో పరిణామాలు తీవ్రంగా ఉంటాయని బ్యాంకర్లను హెచ్చరించారు.

సూటు బూటు వేసుకుని వచ్చే వారికి బ్యాంకర్లు రుణాలను మంజూరు చేసే విధానానికి స్వస్తి పలకాలని, సమాజంలో బడుగు, బలహీన వర్గాల సంక్షేమాన్ని, అభివృద్ధిని కాంక్షిస్తూ వారికి కూడా తగిన స్థాయిలో రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లకు ఆయన సూచించారు. అప్పుడే బ్యాంకర్లు సామాజిక బాధ్యత నిర్వహించిన వారవుతుతారన్నారు.

జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ జి. సృజన, అదనపు సంయుక్త కలెక్టర్ ఎ. శిరి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శరత్ బాబు, జిల్లా సాంఘిక స7ంమ ఉప సంచాలకులు డి.వి. రమణమూర్తి, ఎస్.సి .కార్పొరేషన్ ఇ.డి. మహాలక్ష్మి, జిల్లా వెనుకబడిన తరగతుల సం7మ శాఖ ఉప సంచాలకులు నాగేశ్వరరావు, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి భవాని, ఎస్.టి. బి.సి. కార్పొరేషన్లు అధికరులు, పలు బ్యాంకుల కంట్రోలర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

విశాఖ స్టీల్ ప్లాంట్‌పనితీరు భేష్

టర్బో బ్లోయర్ బ్లాస్ట్ ఫర్నేష్-3కి కోల్డ్ బ్లాస్ట్‌ను అనుసంధానిస్తుందన్నారు.

స్టీల్ ప్లాంట్ బ్రాండ్ అంబాసిడర్,

బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పి.వి.సింధుకు ఘన సత్కారం

వైజాగ్ స్టీల్ ప్లాంట్ బ్రాండ్ అంబాసిడర్, ప్రపంచ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పి.వి.సింధును ఘనంగా సత్కరించారు. స్టీల్ ప్లాంట్ ఎం.పి.హాల్‌లో జరిగిన కార్యక్రమంలో కేంద్ర ఉక్కు శాఖ మంత్రి చౌదరిభీరేందర్ సింగ్ బ్యాడ్మింటన్ కోచింగ్ క్యాంపును ప్రారంభించారు. అనంతరం బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పి.వి.సింధుకు జ్ఞాపికనిచ్చి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి.వి.సింధును ఆర్.ఐ.ఎన్.ఎల్ విశాఖ ఉక్కు యాజమాన్యం బ్రాండ్ అంబాసిడర్‌గా గుర్తించడం అభినందనీయమని అన్నారు. సింధు బ్యాండ్మింటన్‌లో మరింత రాణించాలని, దేశానికి పేరు తేవాలని ఆకాంక్షించారు. క్రీడల అభివృద్ధికి విశాఖ ఉక్కు మరింత ప్రోత్సాహం ఇవ్వాలని సూచించారు. అనతంరం స్టీల్ ప్లాంట్ సి.యం.డి. మధుసూధన్ కేంద్ర మంత్రి చౌదరి భీరేందర్ సింగ్ ఘనంగా సన్మానించారు.

పచ్చనోట్లు కోసం ప్రభుత్వ స్థలాలకు చిచ్చు

- హరతికర్పూరములా కరిగిపోతున్న సర్కార్ స్థలాలు

- చోద్యం చూస్తున్న రెవిన్యూ యంత్రాంగము - ప్రభుత్వస్థలములో బోర్డులు ఎక్కడ?

పరవాడ: పరవాడ మండ లములో గల ప్రభుత్వ స్థలములో హెచ్చరిక బోర్డులు కానరాలేదు. ప్రభుత్వభూమిలో అక్రమాలను అడ్డుకుంటాము. ప్రభుత్వభూములు రక్షణే మా ధ్యేయం అనే రెవిన్యూ అధికారులు సిబ్బంది మాత్రం ప్రస్తుతము ప్రభుత్వ భూములు అన్యాక్రాంతము అయిపోతు ఉంటే తమకు పట్టనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. కొంతమంది బడాబాబులు ప్రభుత్వ స్థలాలకు, ఆక్రమణనకు స్కెచ్ వేస్తుంటే వారికి రెవిన్యూ అధికారుల్లో క్రింద స్థాయి ఉద్యోగులు కొందరు పచ్చనోట్లు కోసము ఆశపడి వారికి కొమ్ము కాస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటీవల కాలములో పరవాడ సర్వేనెంబర్ పదకుండు లో గల ప్రభుత్వ స్థలమును చదునుచేసి ఇళ్ళు నిర్మంచడానికి కొందరు స్కెచ్ వేశారు. మరియు సర్వేనెంబర్ ఒకటిలో గల ప్రభుత్వ స్థలములో చదునుచేసి గ్రావెల్ ను వేశారు. ఇక్కడ ఇంత తతంగము జరుగుచున్న రెవిన్యూ అధికారులు మాత్రము నిమ్మకు నీరెత్తిన్నట్లు వ్యవహరిస్తు న్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. కాగా ఈ స్థలములో ప్రభుత్వ హెచ్చరిక బోర్డులు వేయ లేదు. ఇది ఇలా ఉంటే భూఅక్రమణలకు పాల్పడ్డ వారిపై క్రిమినల్ కేసులు పెట్టాల్సిన అధికారులు మాత్రము అక్రమణదారులును హెచ్చరించి వదిలేస్తున్నారు. వారి కొంతకాలము ఆక్రమణను సక్రమం చేసుకున్న పరిస్థితులు మండలములో చాలా ఉన్నాయి.

దానికా చక్కటి నిదర్శనమే పరవాడ సర్వేనెంబర్ పదకుండులో ఒక వ్యక్తి ప్రభుత్వస్థలమును అక్రమించుకొని ఇళ్ళు కట్టడానికి కొండను చదును చేశారు. దీనిపై రెవిన్యూ అధికారులుకు సమాచారము వెళ్ళింది. వెంటనే స్పందించిన రెవిన్యూ అధికారులు పనికి అడ్డుకట్టవేసి హెచ్చరించి వదిలేసారు. కాగా పోయిన అదివారము మరలా ఆ వ్యక్తి ఆ స్థలములో ఇళ్ళుకట్టడానికి స్కెచ్ వేసాడు.

ఇక్కడ ఇంత తతంగము జరుగుచున్న సర్కార్ స్థలములో హెచ్చరిక బోర్డులు కానరాలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైన రెవిన్యూ అధికారులు స్పందించి ప్రభుత్వ స్థలములను ఆక్రమణకు గురి కాకుండా చూసి ప్రభుత్వ స్థలములో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తారో లేక బడాబాబులుకు వత్తాసు పలుకుతారో వేచిచూడవల్సిందే!

కనుల పండువగా సత్యదేవుని తెప్పోత్సవం



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి కలియుగ వె%కుంఠంగా విరాజిల్లుతున్న తూర్పు గోదావరి జిల్లా అన్నవరం సత్యదేవుని తెప్పోత్సవం ఆదివారం రాత్రి పంపా సరోవరంలో కనుల పండువగా సాగింది. మధ్యాహ్నం 3.45 గంటలకు భాజాభజంత్రీలు, వేద మంత్రాల నడుమ అనంతలక్ష్మీ సమేతుడైన సత్యదేవుడు కొండపై నుంచి కొండ దిగువున ఉన్న పవర్‌హౌస్ వద్ద సుగంధ పుష్పమాలికలతో అలంకరించిన ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై ఆశీనులు గావించారు. సాయంత్రం 5.45 గంటల నుంచి విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవాచనం, కలశస్థాపన, ప్రతిమారాధన, తులసి దాత్రి పూజను అర్చక స్వాములు ఘనంగా నిర్వహించారు. ఆషాఢ శుద్ధ ఏకాదశి (తొలి ఏకాదశి) రోజున శ్రీమహావిష్ణువు పాలకడలిలో శయనించి క్షీరాబ్ధి ద్వాదశి రోజున యోగనిద్ర నుంచి మేల్కోవడానికి ప్రతీకగా ప్రతి ఏటా విష్ణుస్వరూపుడైన సత్యదేవునికి ఈ మహోత్సవాన్ని జరిపిస్తారు.

సత్యదేవుని సన్నిధిలో బ్రహోత్సవాలు తరువాత అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే కార్యక్రమం ఇదే కావడంతో అధికారులు దీనికి తగ్గ రీతిలో విస్తృత ఏర్పాట్లు చేశారు. పూజలనంతరం క్షేత్ర పాలకులైన సీతారాముల సమక్షంలో స్వామి అమ్మవార్లను విద్యుద్దీపకాంతుల నడుమ ఏర్పాటు చేసిన హంసవాహనంలో ముమ్మూరు పంపా సరోవరంలో విహరింపచేశారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రం నలుమూలల నుంచి విచ్చేసిన అశేష భక్తజనం ప్రత్యేక్షంగా తిలకించారు. సుమారు 30 వేల మంది భక్తులు విచ్చేసినట్టు ఆలయ వర్గాలు పేర్కొన్నాయి.ఈ కార్యక్రమంలో ఈవో ఈరంకి.జగన్నాధరావు,చైర్మన్ ఐవి రోహిత్, పిఆర్వో తులా.రాముడు, పాలకమండలి సభ్యులు, మరియు ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.